




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 153 వెల : 4 ఆదివారం 18 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్



హైదరాబాద్,మే17: మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్‌సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసు కొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. వివరాలు 2లో

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..


- అఖిలపక్షం ఏర్పాటు



న్యూఢిల్లీ, మే 17:ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి, సరిహద్దు వద్ద చోటు చేసుకున్న ఉద్రిక్తతల క్రమంలో పాకిస్తాన్ పై భారత్.. దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడానికి కేంద్ర ప్రభుత్వం.. అఖిలపక్షం ఏర్పాటు చేసి.. ఆ బృందాన్ని భాగస్వామ్య దేశాలకు పంపనుంది. ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ దాడి తర్వాత భారత్.. సరిహద్దు ఉగ్రవాదంపై నిరంతర పోరాటాన్ని తెలియజేసేందుకు మే నెల చివరిలో కేంద్ర ప్రభుత్వం ఏడుగురు అఖిలపక్ష ప్రతినిధులను కీలక భాగస్వామి దేశాలకు పంపబోతోంది. ఈ అఖిలపక్షంలో కాంగ్రెస్ నుండి శశి థరూర్, బిజెపి నుండి రవిశంకర్ ప్రసాద్, జెడియు నుండి సంజయ్ కుమార్ ఝా, బిజెపి నుండి బైజయంత్ పాండా, డిఎంకె నుండి కనిమొళి కరుణానిధి, ఎన్‌సిపి వివరాలు 2లో

## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

- పాక్ ప్రధాని షెహబాజ్ ఒప్పుకోలు



/ఇస్లామాబాద్,మే17: ఇటీవలి ఆపరేషన్ సిం దూరలో భాగంగా తమ దేశం భారతదేశపు క్షిపణుల దాడి లో తమ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసమైనట్లు పాకిస్థాన్ అంగీకరించింది. దేశ ప్రధాని షెహబాజ్ వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

- తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య




హైదరాబాద్,మే17: పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమ యస్ఫూర్తిని మెచ్చుకోవాల న్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు వివరాలు 2లో

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

- కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
- అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్



/హైదరాబాద్,మే17: దశాబ్దాల పాటు- దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, వివరాలు 2లో

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షించిన మంత్రి పొన్నం




/హైదరాబాద్,మే17: తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమీక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్య మంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వివరాలు 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

/హైదరాబాద్,మే17: పార్టీలకు అతీతంగా హైదరాబాద్ అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసికట్టుగా పనిచేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, తరవాత అంతా అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. దేశాభివృద్ధికి వివరాలు 2లో

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

- భూ సేకరణ పోరాట కేసు కొట్టివేత



/హైదరాబాద్,మే17: మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట దక్కింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు కొట్టివేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు భూ సేకరణ అంశంలో మంత్రి శ్రీధర్‌బాబుపై సహా 13 మందిపై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2017లో శ్రీధర్‌బాబుతోపాటు- పలువురు కాంగ్రెస్ నేతలపై అప్పటి ప్రభుత్వం కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. కేసును కోర్టు కొట్టివేసిన అనంతరం వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మహిళలే దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కు కుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## పాక్‌పై దౌత్య యుద్ధానికి సిద్ధమైన భారత్..

(మొదటి పేజీ తరువాయి)

నుండి సుప్రియా సులే, శివసేన నుండి ఏక్‌నాథ్ షిండే చోటు కల్పించారు.పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ.. "ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరాటం నేపథ్యంలో అఖిలపక్ష ప్రతినిధులు ఈ నెల చివర్లో UN భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామి దేశాలను సందర్శిస్తారు. అన్ని రూపాల్లో, వ్యక్తీకరణలలో ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో జాతీయ ఏకాభిప్రాయం, దృఢమైన విధానాన్ని అఖిలపక్ష ప్రతినిధులు ప్రదర్శిస్తారు. ఉగ్రవాదంపై శూన్య సహనం అనే బలమైన సందేశాన్ని వారు ప్రపంచానికి తెలియజేస్తారు" అని పేర్కొంది.

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే కీలకమని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే పదవులు, రాజకీయ పార్టీలు శాశ్వతం కాదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్పీఆర్ హిల్స్‌లో రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించిన రిజర్వా యర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ , మేయర్ విజయలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. కిషన్‌రెడ్డి మాట్లాడారు. హైదరాబాద్ అభివృద్ధికి సహకరిస్తామని కేంద్రం చెబుతోం దన్నారు. మెట్రో డీపీఆర్‌ను పూర్తిస్థాయిలో కేంద్రానికి పంపలే దని.. సమగ్రంగా పంపిస్తే ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలకు ఎలా మేలు చేస్తున్నా మనేది నేతలు ఆలోచించాలని తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీ యాలు.. తర్వాత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు.



## భారత్ క్షిపణి దెబ్బలు తిన్నాం

(మొదటి పేజీ తరువాయి)

షరీఫ్ తొలిసారిగా శనివారం ఈ విషయాన్ని వెల్లడించారు. తమ వౌమానిక స్థావరాలకు ఎటువంటి ముప్పు జరగలేదని ఇంతకాలం పాక్ సైన్యం, నాయకత్వం చెపుతూ వచ్చింది అయితే ఇందుకు భిన్నంగా షరీఫ్ అధికారిక ప్రకటన వెలువడింది. భారత్ క్షిపణుల దెబ్బ భరించాల్సి వచ్చిందని, తమ దేశ కీలక వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన తెలిపారు. ఈ నెల పదవ తేదీన ఉదయ ఒపూట నమాజులు ముగించుకుని తరువాత ఈతకు వెళ్లానని ఈ దశలో తన సెక్యూర్డ్ ఫోన్ మోగిందని , తనకు సైనిక ప్రధానాధికారి జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్ ఫోన్ చేశారని గుర్తు చేసుకున్నారు. దేశంలోని కీలకమైన నూర్ ఖాన్ ఎయిర్‌బేస్‌ను టార్గెట్‌గా చేసుకుని భారతదేశ అత్యంత శక్తివంతమైన క్షిపణుల దాడి జరిగింది.ఈ వైమానిక స్థావరం పరిసరాల్లోని కనుమలలోనే అత్యంత రహస్యంగా పాక్ అణ్వాయుధాలు దాచి ఉంచారని వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ నిల్వలకు ఏమైనా ముప్పు వాటిల్లిందా లేదా అనేది ప్రస్తావించకుండా పాక్ ప్రధాని క్షిపణి దాడులు జరిగాయి. వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయని వివరించారు. తెల్లవారుజామున తనకు దాడి గురించి సమాచారం అందిందని తెలిపారు. భారత క్షిపణి దాడులను తిప్పికొట్టేందుకు చైనా ఆయుధ సంపత్తితో పాటు స్వదేశీ పరిజ్ఞానపు రక్షణవ్యవస్థలను వాడామని చెప్పారు. అయితే వైమానిక స్థావరాలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది చెప్పలేదు. సమీపంలో అణు స్థావరాలపై దాడి జరిగినట్లు, అక్కడ రేడియేషన్ జరిగి, స్థానికుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతున్నట్లు వచ్చిన వార్తలపై ప్రధాని స్పందించలేదు.

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం -టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది.రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్ధిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి. వాటిలో 1,97.450 ధరఖాస్తులను అధికారులు పరిశీలించారు. ఇంకా 17,37,014 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి. రాష్ట్రంలోని మీ సేవ కేంద్రాల్లో 12,56,719 ధరఖాస్తులు రేషన్ కార్డుల కోసం వచ్చాయి. వాటిల్లో 7,71,053 ధరఖాస్తులను పరిశీలించారు. ఇంకా 4,85,666 ధరఖాస్తులను పరిశీలన దశలో ఉన్నాయి.

## మంత్రి శ్రీధర్ బాబుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. భూములు కోల్పోతున్న రైతుల తరఫున పోరాడితే కేసులు పెట్టారని, చివరికి న్యాయమే గెలిచిందని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా విచారణ చేస్తున్న సందర్భంగా రైతుల హక్కులను కాపాడేందుకు వినతిపత్రాన్ని ఇవ్వాలని వెళ్లాము. అధికారం అండతో మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఎనిమిదేళ్లపాటు ఈ కేసు నడిచింది. తాజాగా న్యాయస్థానం కొట్టివేసింది. ఇది ప్రజా విజయం. రైతుల విజయం. పేదరైతు ఘోషను న్యాయస్థానం విన్నది. అధికారం ఉందని నాడు కేసులు పెట్టారు. పోలీసులను అడ్డగోలుగా వినియోగించు కున్నారు. కానీ, ఇవాళ ప్రజాస్వామ్యం ఉంది. చట్టాలను నమ్ముతూ మేం ముందుకు వెళ్తున్నాం. మాకు అధికారం ఉందని ఎక్కడా దుర్వినియోగం చేయడం లేదు. భారాస ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూడా నిలవలేదు. దానిపైనా విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

## కొనసాగుతన్న సరస్వతీ పుష్కరాలు

**• పుణ్యస్నానం ఆచరించిన మంత్రి తుమ్మల**



/కాళేశ్వరం,మే17: కాళేశ్వరం సరస్వతి నది పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. పుష్కర ఘాట్‌లో మూడో రోజు పుణ్యస్నానాలు ఆచరించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం రాత్రి గాలివాన బీభత్సం కారణంగా రహదారులన్నీ బురదమయంగా మారాయి. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ప్రత్యేక హెలికాప్టర్‌లో కాళేశ్వరానికి చేరుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పుణ్య స్నానం ఆచరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలకు సహకరించారు. ఇకపోతే కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల వాహనాలకు టోల్ ట్యాక్స్ రద్దు చేశారు. ఈమేరకు భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ ప్రకటించారు. వాహనాల రద్దీ నియంత్రణకు టోల్ ట్యాక్స్ రద్దు చేసినట్లు ప్రకటించారు.

## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, మే 17:సామాజిక వ్యవహారశైలిలో కొట్టొచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహాత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు.హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహాత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.



## డ్రగ్స్ కట్టడిలో తెలంగాణ అగ్రస్థానం

**• ఎక్స్ వేదికగా పోలీసులకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు**

/హైదరాబాద్,మే17: డ్రగ్స్ కట్టడిలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్రస్థానం సాధించడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. 138 దేశాలతో పోటీపడి ప్రథమ స్థానం సాధించడం గర్వంగా ఉందని చెప్పారు. ఈ ఘనత సాధించిన హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, ఆయన బృందానికి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణకు కృషి చేస్తున్న ప్రతి పోలీసుకు మద్దతుగా ఉంటామన్నారు. ప్రపంచానికే తెలంగాణ రోల్ మోడల్‌గా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు.

## చెరువుల్లో వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు

**• హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**


/హైదరాబాద్,మే17: నగరంలోని చెరువుల్లో మట్టి, నిర్మాణ వ్యర్థాలు పోస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. చెరువులపై నిఘా ఉంటుందని, మట్టిపోసిన వారిని సాక్ష్యాధారాలతో పట్టు-కుని క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు. పలు రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టు ప్రతినిధులతో హైడ్రా కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన రంగనాథ్.. చెరువుల పరిరక్షణపై దిశానిర్దేశర చేశారు. బిల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్లు కలిసి.. మట్టిని ఎక్కడపోయాలో ముందుగానే ఒక అవగాహనకు రావాలని సూచించారు. అలా కాదని ఎవరికి వారు మట్టిని తరలించే పని కాంట్రాక్టర్‌కు అప్పగించాం.. ఆయన ఎక్కడ పోస్తే మాకేంటి అనేలా వ్యవహరిస్తే అందరిపైనా కేసులు పెడతామని హెచ్చరించారు. ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మిగులుతాయని దగ్గర్లోని చెరువుల ఒడ్డున పడేస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు డ్రైవర్, వాహన యజమాని, మట్టిని ఎక్కడి నుంచి తెస్తున్నారో సదరు నిర్మాణ సంస్థ యజమానిపై కూడా క్రిమినల్ కేసులు పెడతామన్నారు. శిఖం భూముల్లో కూడా మట్టి నింపరాదని సూచించారు. హైడ్రా పోలీసు స్టేషన్ కూడా అందుబాటు-లోకి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఎవరైనా చెరువుల్లో మట్టిపోస్తున్నట్లు- గమనిస్తే హైడ్రా ఫోన్ నెంబర్ 9000113667తో పాటు- ఎక్స్ అకౌంట్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. చెరువులో మట్టి పోస్తున్న లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, మట్టిని సర్దుతున్న జేసీబీల వీడియోలను కూడా హైడ్రాకు పంపించాలని సూచించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో పాటు- కళాశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ ఇందులో భాగం కావాలని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

## ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి: మహేశ్‌కుమార్ గౌడ్

/హైదరాబాద్,మే17: భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాక్ ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్‌తో సాధించిందేమిటి.. కోల్పోయిందేమిటో చెప్పాలని ఆయన అన్నారు. మతం పేరిట రాజకీయాల్లో లబ్ధి పొందడం బిజెపికి పరిపాటి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణ కోసం సంవిధాన్ బచావో కమిటీ వేస్తామని తెలిపారు. 2026లో డీలిమిటేషన్ దృష్ట్యా.. పార్టీకి సలహాలు.. సూచనలు ఇచ్చేందుకు డీలిమిటేషన్ కమిటీ వేస్తామని అన్నారు.అనంతరం మహేశ్‌కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. ఉనికి కోసమే బిఆర్ఎస్ నేతల ఆరాటం అని.. కవిత, కెటిఆర్, హరీశ్‌రావుల మధ్య పోరు నెలకొందని అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి బిఆర్ఎస్ కనపడదు అని తెలిపారు. తాజాగా మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ.. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసత్య ప్రచారంపై సైబర్‌క్రైమ్‌లో కొండ సురేఖ ఫిర్యాదు చేస్తారని స్పష్టం చేశారు. తెలంగాణ సిఎం మార్పు అనేది ప్రతిపక్షాల కల్పి కుట్ర అని అన్నారు.



# ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి సన్నాహాలు



## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**కరీంనగర్/మానకొండూర్, మే 17** మానకొండూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడుతగా మండలానికో గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ఎంపిక చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వగా, ఆయా గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనులు ప్రగతిలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పైలట్ గ్రామాలుగా మానకొండూర్ మండలం లో ముంజంపల్లి, శంకరపట్నం మండలంలో ఇప్పలపల్లి, తిమ్మాపూర్ మండలంలో కొత్తపల్లి, గన్నేరువరం మండలంలో గుండ్లపల్లి, బెజ్జంకి మండలంలో వీరాపూర్,ఇల్లంతకుంట మండలంలో సిరికొండ గ్రామాలు ఎంపికైనట్టు ఆయన వివరించారు. కాగా, పైలట్ గ్రామం మినహా మిగితా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు వేగవంతం చేశామని, త్వరలోనే తేదీ ఖరారు చేసి ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు

# దళితుడిని చితకబాదిన ఎస్ఐ భార్గవ్ ను సస్పెండ్ చేయాలి

**ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**
**టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్**

**కరీంనగర్/సైదాపూర్, మే 17** సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామనికి చెందిన దళిత యువకుడు బత్తుల మహేందర్ ను సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ చితక బాధడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బాధితుడు మహేందర్ ను టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ ఆట్రసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ ఒక అమాయక దళితుడిపై సైకోగా ప్రవర్తించి విపరీతంగా కొట్టడం జరిగింది డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ బత్తుల మహేందర్ అనే దళిత యువకుడు బైక్ పై వెళుతుంటే డ్రంక్ అండ్ డ్రైవ్ చేశారు. అప్పుడే మహేందర్ కు ఫోన్ వస్తే మాట్లాడుతుండగా నేను మాట్లాడుతుంటే నీవు ఫోన్ మాట్లాడతావా రా అని చెంపలపై విపరీతంగా కొడుతుంటే అక్కడే ఉన్న కానిస్టేబుల్ ఆకాష్ రెడ్డి మా సార్ కు గౌరవం ఇవ్వవా రా అని మా సార్ ముందు ఫోన్ మాట్లాడతావా రా అంటూ లాటితో విపరీతంగా వీపుపై కొట్టడం మొదలుపెట్టాడు.



ఇలా 30 నిమిషాల పాటు ఎస్సై భార్గవ్ తన సిబ్బందితో కలిసి విపరీతంగా మహేందర్ ను కొట్టారు. మహేందర్ ను బూతులు తిడుతూ మీ మాదిగ లంజా కొడుకులకు బల్బులు ఎక్కువ రా అని వ్యంగంగా తిడుతూ అవహేళన చేసి మాట్లాడుతూ కొట్టాడు. బాధితుడి మళ్లీ బెదిరించి జైలుకు పంపుతానని తనదే తప్పని మహేందర్ తో ఒక లేఖ రాయించుకున్నాడు. అదే రోజు రాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి తల్లిదండ్రులు చేర్చగా చెవుల కెళ్ళి విపరీతంగా రక్తం రావడంతో వారు ప్రైవేట్ ఆసుపత్రికి పంపారు. అక్కడ డాక్టర్లు అన్నీ పరీక్షలు నిర్వహించగా రెండు చెవులు కూడా కర్ణభేరీలు పగిలాయి వెంటనే ఆపరేషన్ చేయాలని లేనియెడల చెవులు వినపడని డాక్టర్లు సూచన చేశారు. వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో ఆ దళిత కుటుంబం ఆవేదనతో ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారు. ఇలాంటి కీచక ఎస్సై దౌర్జన్యానికి ఒక దళిత యువకుడు బలి కావడం చాలా బాధాకరమని ఎస్సై భార్గవ్ ఫ్రెండ్లీ పోలీసు మరిచి ఒక రాక్షసుడిగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భార్గవ్ లాంటి ఎస్ఐలు ఈ సమాజంలో చీడపురుగులుగా ఉన్నారని ఈ సమాజాన్ని మార్చవలసిన పోలీసు వ్యవస్థ ఇలా ప్రవర్తించడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు .ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని ద్షిణమధ్య రైల్వే జిఎం కు కొలగని శ్రీనివాస్ వినతి

**కరీంనగర్, మే 17** కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి, రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని, ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరించడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# తిరుపతిరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కరీంనగర్/తిమ్మాపూర్, మే 17** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన సిరికొండ తిరుపతిరావు కుటుంబాన్ని శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. కుమారుడు అఖిల్ రావు మరణాన్ని తట్టుకోలేక తండ్రి తిరుపతిరావు తనువు చాలించడం దిగ్భ్రాంతికరమన్నారు. సుమారు రెండు మాసాల వ్యవధిలోనే తండ్రీ కొడుకులిద్దరూ మరణించడం అత్యంత విషాదకరమని యన పేర్కొన్నారు. కొడుకును, భర్తను కోల్పోయిన శ్యామలను ఎమ్మెల్యే ఓదార్చారు. శ్యామల కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, కాంగ్రెస్ పార్టీ మన్నెంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్, పార్టీ బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పొట్ట శ్రీనివాస్ యాదవ్, బుర్ర కనుకయ్యగౌడ్, గ్రామ ఉపాధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, నాయకులు మేడి అంజయ్య, తాళ్లపల్లి కొమురయ్య, శానగొండనర్సింహస్వామి తదితరులు ఉన్నారు.

# హైపర్ టెన్షన్ డే కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎం అండ్ హెచ్ ఓ

**కరీంనగర్, మే 17** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ప్రపంచ హైపర్ టెన్షన్ డే సందర్భంగా ప్రోగ్రాం అధికారులతో కలిసి జండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. తర్వాత ఆఫీస్ స్టాఫ్ అందరికీ స్క్రీనింగ్ చేసి రక్తపోటు నిర్ధారణ అయిన వారికి చికిత్స అందించడం జరిగింది. తదనంతరము ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మే,17 వ రోజున ప్రపంచ రక్తపోటు దినం జరుపుకుంటున్నాం. ఈ సంవత్సరము థీమ్‌తీవంంబతీవ,%“ఒత్తిడిని సమతుల్యం చేసుకోండి, ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించండి.”అనే ప్రతిజ్ఞతో ముందుకు వెళ్తున్నాం. అధికారక్త పోటు వల్ల కలిగే సమస్యలను ఎదుర్కోవడం కంటే దానిని తగ్గించుకోవడం మంచిదన్నారు. వయోజన జనాభాలో 45% పైగా అధిక రక్తపోటుతో




బాధపడుతున్నారు. అధిక రక్తపోటు అన్ని సామాజిక, ఆర్థిక, ఆదాయ వర్గాలలో స్థిరంగా ఉండి వయసుతో పాటు పెరుగుతున్నది.రక్తపోటును అదుపులో ఉంచుకునేందుకు చేయాలన్నారు) కొన్ని సూచనలు మనం తప్పకుండా పాటించా- అధిక బరువు ఉంటే తగ్గించుకోవడం -సాధారణ నడకతో పాటు వ్యాయామం, యోగాసనాలు చేయడం-చక్కెర మరియు శుద్ధి చేసిన కార్బోహైడ్రేటులను తగ్గించడం-నూనె మరియు ఉప్పులను చాలావరకు తగ్గించుకోవడం -ధూమపానం మద్యపానానికి దూరంగా ఉండటం -అధిక ఒత్తిడిని తగ్గించుకోవడం -ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నించడం(%ువఅంఱశీఅ టతీవవ)%-మంచి ప్రశాంతమైన నిద్రను పెంపొందించుకోవడ ం.అధిక రక్తపోటు ఉన్నవారు ఖచ్చితంగా పరీక్షించుకొని సరైన మోతాదులో క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడిటిటి డాక్టర్ ఉమా శ్రీరెడ్డి, పివో ఎన్ సి డి డాక్టర్ విప్లవ శ్రీ, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనా జవేరియా, డెమో రాజగోపాల్, డిపిఒ స్వామి, ఎన్ సి డి సూపర్ వైజర్స్ పోచయ్య, శ్రీనివాస్, ఆఫీస్ స్టాప్ అందరూ పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సును ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**జగిత్యాల/బుగ్గారం, మే 17** భూ భారతి చట్టం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సును రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. కొద్ది సేపటి క్రితమే బుగ్గారం చేరుకొని ఈ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణకుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షకభటులకి చలువ కళ్ళద్దాలు బహుకరించిన ముత్తంశెట్టివంశీ




**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలం రక్షకభటులకి తమ తాతగారి పేరున మరియు ముత్తంశెట్టి వంశీ పుట్టిన రోజు సందర్భంగా వంశీ మాడుతూ చిన్నప్పటి నుండి పోలీసు శాఖ అంటే అత్యంత గౌరవం ఇష్టం ఉండేదని పోలీసు ఉద్యోగం అంటేనే నిత్యం ఉరుకులు పరుగులు తీసేదని ఒక్కో సారి కుటుంబాన్ని సైతం దూరంగా గడపాల్సిన అనేక సందర్భాలు ఉంటాయని ఇవన్ని నిరంతరం ప్రజాహితం కోసం ఎండా వాన అని చూడకుండా తమ బాధ్యతలను కాపాడుకుంటూ నిద్రలేని రాత్రులను గడిపే మహనీయులుగా భావిస్తాను అని మండుటెండలో సైతం శ్రమించి పనిచేస్తూ ఒక ప్రక్క ట్రాఫిక్ నియంత్రణ మరో ప్రక్క అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన ఇంకో ప్రక్క అంతే కాక లా అండ్ ఆర్డర్ పాటిస్తూ ప్రజలకు ప్రశాంతంగా ఉండటానికి రక్షణ కల్పిస్తూ ఎంతటి బాధలనైన గుండెలలో దాచుకొని చిరునవ్వు నవ్వు మాత్రమే పైకి కనిపించేలా తమ కర్తవ్యానికి బాధ్యులుగా నిబద్ధతతో పని చేసే నిరంతర శ్రమ జీవి పోలీస్ మాత్రనే అని న్యాయానికి చట్టానికి ప్రతిరూపంగా కనిపించే గొప్ప వ్యక్తులు పోలీసువారు అని మండు వేసవిని దృష్టిలో పెట్టుకొని తన వంతుగా మానవత్వంతో కూలింగ్ గ్లాస్ కళ్ళద్దాలు బహుమతిగా స్థానిక ఎస్ ఐ రామకృష్ణ,రాయల సుబ్బారావు,వల్లభనేని వెంకటేశ్వరరావు తదితర స్నేహితుల చేతుల మీదుగా పోలీసు సిబ్బందికి ఇవ్వటం జరిగింది,ఈ కార్యక్రమంలో వంశీ స్నేహ బృందం పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కాళేశ్వరంలో ట్రాఫిక్ జామ్

**భారీగా నిలిచిపోయిన వాహనాలు**
**ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న ఎస్పీ, కలెక్టర్**



**భూపాల పల్లి మే 17** భూపాలపల్లి సరస్వతి పుష్కరాలు పురస్కరించుకొని మూడవ రోజు కాళేశ్వరానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండే ఆర్టిసి, ప్రైవేట్ వాహనాల్లో భారీగా భక్తులు తరలి రావడంతో ప్రధాన కూడలిలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే రంగంలోకి దిగి ద్విచక్ర వాహనంపై పర్యటిస్తూ ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. కాళేశ్వరంలో అకాల వర్షం – పుష్కరాలపై ఇద్దరు కలెక్టర్లు సమీక్ష జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షం నేపథ్యం లో ఏర్పడిన పరిస్థితులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ స్వయంగా పర్యవేక్షించారు. రాత్రి నుండి ఇద్దరూ జిల్లా బాస్ లు సరస్వతి ఘాట్, టెంట్ సిటీ, స్టాల్స్ వంటి ముఖ్యమైన ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు.వర్షం కారణంగా విద్యుత్తులో తాత్కాలిక అంతరాయం ఏర్పడిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టి మళ్లీ విద్యుత్ సరఫరా కొనసాగించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఎన్‌డిఆర్ ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు అవసరమైన సహాయ చర్యలు అందిస్తున్నాయి. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత సిబ్బందికి సూచనలు, మార్గదర్శకాలు అందజేస్తున్నారు.

# సరస్వతి పుష్కరాలు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసే భక్తుల వాహనాలకు టోల్గేట్ రద్దు

**భూపాల పల్లి మే 17** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వాహనాల నుంచి ఎలాంటి టోల్ గేట్ చేయొద్దని ఆయన ఆదేశించారు. పుష్కరాల కు వచ్చే భక్తులు కాళేశ్వరంలో టోల్ గేట్ చెల్లించొద్దని సూచించారు. వాహనాలు రద్దీ నియంత్రణకు టోల్ గేట్ రద్దు చేసినట్లు ఆయన వివరించారు



# లక్ష్మీదేవి పేట నుండి కొండగట్టు వరకు హనుమాన్ స్వాముల పాదయాత్ర




**ములుగు ప్రతినిధి మే 17** లక్ష్మీదేవి పేట ప్రసిద్ధి గాంచిన హనుమాన్ దేవాల యం నుండి కొండగట్టు వీర హనుమాన్ దగ్గరికి శనివారం సాయంత్రం ఆంజనేయస్వామి మాలాధా రూలు పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు వీరికి గ్రామ ప్రజలు స్వాగతం పలుకు తూ జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు

# శోభాయమానంగా హనుమాన్ శోభా యాత్ర

**- మత సామరస్యం చాటిన ముస్లిం యువకుడు**
**- శోభాయాత్రకు డిజే సమకూర్చిన గౌస్ పాషా**







**రేగొండ, మే 17** రేగొండ మండల కేంద్రంలో సామల తిరుపతి రెడ్డి స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర శనివారం శోభాయమానంగా నిర్వహించారు. హిందువులు ప్రాధాన్యమిచ్చే హనుమాన్ శోభాయాత్రకు ముస్లిం యువకుడు గౌస్ పాషా డిజె సమకూర్చి మత సామరస్యం చాటాడు.ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ప్రతిమను వాహనం పైకి చేర్చి సర్వాంగ సుందరముగా అలంకరించారు. అనంతరం మండలకేంద్రంలోని వీధి వీధి నా ఆంజనేయ నామస్మరణతో ఉరిగింపు నిర్వహించారు. శ్రీ రామ నామస్మరణతో మండల కేంద్రం పులకించిపోయింది. గ్రామంలోని మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. పిల్లలు, హనుమాన్ స్వాములు భక్తి గీతాలను నృత్యాలు చేస్తూ శోభాయాత్ర సందడి చేశారు. ఎక్కడ చూసినా కాషాయం రంగు జెండాలు రెపరెపలాడాయి. జై శ్రీరాం, జై హనుమాన్ అంటూ స్వాములు స్వాములు చేసిన శోభాయాత్ర వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో గురు స్వాములు సామల తిరుపతి గురుస్వామి, ఏనుగు జనార్దన్ గురు స్వామి, భాస్కర్ల రాజు గురుస్వామి, ఎడ్ల శ్రీను గురుస్వామి, శ్రీకాంత్ గురుస్వామి, గజ్జెల సుమన్ గురుస్వామి, స్వాములు పొద్దుటూరు మధుకర్ రెడ్డి, నరసింగరావు, సుమన్ రెడ్డి, అంజి, సురేష్, ఎల్దండి నరేష్,కృష్ణ, నరేందర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో 20 మంది మావోయిస్టులు అరెస్ట్

**ములుగు ప్రతినిధి మే 17** :ములుగు జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టులను అరెస్టు చేసి మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురు దెబ్బ కొట్టారు. ములుగు జిల్లాలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్ చూపిస్తుంది.సుమారు ఎనిమిది మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోగా, మరో 20 మంది అరెస్ట్ అయ్యారు. తెలంగాణ–చత్తీస్‌ఘడ్ సరిహద్దుల సమీపంలో గల వెంకటా పురం, వాజేడు, పేరూర్, పోలీస్ స్టేషన్ పరిధిలోగల కర్రె గుట్ట అటవీ ప్రాంతంలో భారీ ఆపరేషన్ నిర్వహించి మొత్తం 20 మంది మావోయిస్టులను అరెస్టు చేశారు.వారి దగ్గర నుంచి భారీ గా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఎస్పీ శబరిష్




ఎదుట వివిధ హోదాల్లో పని చేస్తున్న మావోయిస్టు పార్టీ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోవడానికి నక్సలైట్లు సుముఖత చూపిస్తున్నారు. పోలీసులు నిర్వహిస్తున్న పోరు కన్నా–ఊరు మిన్న.. మన ఊరుకి తిరిగి రండి అనే కార్యక్రమంతో సత్ఫలితాలు ఇస్తున్నాయి. అయితే,లొంగిపోయిన మావోయిస్టుల మీద ఉన్న రివార్డులు 24 గంటల్లో వారి ఆకౌంట్లో జమ చేస్తున్నా మని ఎస్పీ శబరిష్ తెలిపారు.లొంగిపోయిన మావోయి స్టులకి పునరావాసం కల్పించి అన్ని విధాల ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. వారి ఆరోగ్య సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల కళ్యాణం



**ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు**
**కళ్యాణం ను తిలకించించిన భక్తులు**
**దాతల సహకారం మరువలేనిది**





**ములుగు ప్రతినిధి వెంకటాపూర్,మే17** :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో శ్రీమతి రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల కళ్యాణం తృతీయ వార్షిక బ్రహ్మోత్సవం ను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.శ్రీ విశ్వవసు నామ సం.వైశాఖ బహుళ పంచమీ శనివారం రోజున ఉదయం 6గం.లకు సుప్రభాతం ను, 8గం. లకు అష్టోత్తర శతకలశ ఆవాహన పూజ ను,10.30 గం.లకు అష్టోత్తర శతకలశ పూజ అభిషేకం,మరియు మూలమంత్ర హెూమం,01.30 గం.లకు పూర్ణాహుతి కార్యక్రమం ను చేయడం జరిగింది..అనంతరం రుక్మిణీ సత్యభామ సహిత శ్రీకృష్ణ కళ్యాణం తర్వాత మంగళహారతులు,భక్తిగీతాలపన, కోలాటం,నృత్యాలు, భజన బృందాలతో పాటలు తో అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను చేయడం జరిగింది.పురోహితులు ముదుంబై వంశీ కృష్ణమాచార్యులు,సహాయ అర్చకులు మరిం గంటి గిరిదర చార్యులు,ముదుంబై జయకృష్ణామా చర్యులు, ఆలయ అర్చకులు మూడుంబై బాలకృష్ణ చార్యులు, గొంగల మటం విజయ్,కొలనుపాక సదాశివుడు,అప్పవారి నరేంద్ర స్వామి,ఉప్పునూతల బ్రహ్మచారి వేదమంత్రాలతో అంగరంగ వైభవంగా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి కళ్యాణంలో నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో పెంచాల వనజ సుధాకర్,మండల చిన్న వెంకట రమణ రెడ్డి,గుడి కమిటీ చైర్మన్ మందల మధుకర్ రెడ్డి,కార్యదర్శి మందల ప్రభాకర్ రెడ్డి, పెంచాల శ్వేత దీపక్,గురు స్వాములు రామగిరి శ్రీనివాస్,నాగుల రవి,పిన్ రెడ్డి సంజీవ రెడ్డి,అలెటి సతీష్,శానం రఘు,గట్టు ప్రశాంత్,కత్తి మొగిలి,కాంతల సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు ప్రతినిధి మే 17** :ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తో కలసి నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తాగునీటి వసతి, విద్యుత్, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్నపత్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఓపెన్ చేసి ఎలాంటి పొరపాటు జరగకుండా చూడాలని అన్నారు. ఫ్లయింగ్ స్కా ర్డ్స్ , సిట్టింగ్ స్కార్డ్స్, ఏర్పరిచి పర్యవేక్షణ చేయాలని, అందరు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డి. చంద్రకళ డి



ఐ ఈ ఓ, ఎన్. వీరేందర్, డి ఇ సి -I5. బి.శ్రీనివాస్ డి ఇ సి -II, చంద్రశేఖర్, డీఎం & ఎచ్ ఓ, నాగేశ్వర రావు, డి ఇ, టీ



జి ఎన్ పి డి సి ఎల్ సురేష్, సి ఐ, దయానంద్, ఇన్స్పెక్టర్ పోస్టల్ డిపార్ట్మెంట్. ఆయ సంబందిత అధికారులు పాల్గొన్నారు

# హనుమాన్ భక్తులకు తడిబిక్ష ఏర్పాటు చేసిన తహాసీల్దార్ గిరిబాబు

**కార్యక్రమంలో పాల్గొన్న ఎస్. ఐ సతీష్**

**ములుగు ప్రతినిధి మే 17** వెంకటాపురం మండలం ఎల్లారెడ్డి పల్లె గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం లో శనివారం హనుమాన్ భక్తులకు వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు తడిబిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్, ట్రైనీ ఎస్ఐ జగదీష్ రెడ్డిలు పాల్గొని తాసిల్దార్ గిరిబాబు తో కలిసి హనుమాన్ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఇంతకుముందు తాసిల్దార్ గిరిబాబు తో పాటు ఎస్ఐలు సతీష్, జగదీష్ రెడ్డి లు గురు స్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ ఆధ్వర్యంలో అభయాం జనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు స్వామివారి ఆశీర్వచనాలను, తీర్థ ప్రసాదా లను తాసిల్దార్ గిరిబాబుతో పాటు ఎస్సైలు సతీష్,జగదీష్ రెడ్డికి అందజేశారు.



కాగా, తడిపించే సందర్భంగా హనుమాన్ భక్తులు ఆలయం వద్ద చేపట్టిన శ్రీరామ నామస్మరణ గ్రామంలో మారుమోగింది. తడి బిక్షానంతరం అధికారులు హనుమాన్ భక్తులకు పొడి బిక్ష సైతం ఏర్పాటు చేశారు. అమ్మ భక్తులకు పూలు పండ్లతో పాటు సంభావనను అందజేశారు.అనంతరం తహసిల్దార్ గిరిబాబు, ఎస్సైలు సతీష్, జగదీష్ రెడ్డి మాట్లాడారు. హనుమాన్ దీక్ష మూలంగా భక్తి భావం పెరుగుతుందని అన్నారు. హనుమాన్ భక్తులకు తడిబిక్ష ఏర్పాటు చేసే అవకాశం దక్కడం అదృష్టం గా భవిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డిపల్లి హనుమాన్ భక్తులు, గ్రామస్తులు, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా కొనసాగిన నగర సంకీర్తన

**హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహణ**

**ములుగు ప్రతినిధి మే 17**
ములుగు హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో శ్రీ రామాలయ ప్రాంగణం నుండి స్వాములు హనుమాన్ సంకీర్తనలను కీర్తిస్తూ, చాలీసా పారాయణం చేస్తూ ఆధ్యాత్మిక భక్తి గేయాలు, కోలాటాలతో శనివారం నగర సంకీర్తన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో హనుమాన్ స్వామికి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7:35 గంటల నుంచి 11: 30 గంటల వరకు 4 గంటల పాటు నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమంలో హనుమాన్ భక్తమండలి సభ్యులు, పలువురు హిందూ బంధువులు స్వచ్ఛందంగా ఎంతో ఆసక్తితో పాల్గొన్నారు. గ్రామంలోని పుర వీధులు గుండా "శ్రీరామ జయ రామ జయజయరామ, శ్రీ హనుమ జై హనుమ జయ జయ హనుమ" అంటూ గ్రామంలో నగర సంకీర్తన కొనసాగగా భక్తి భావ గీతాలతో వీధులు మారుమోగాయి.నగర సంకీర్తనకు స్త్రీలు మంగళ హారతులతో స్వాగతం పలికి నీల్లార పోశారు.ఈ సంద ర్భంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్త మండలి సభ్యులు మాట్లాడుతూ నగర సంకీర్తనకు వివిధ రకాలుగా



సహకరించిన దాతలకు ఆ భగవంతుని కృప కటాక్షాలు వారికి, వారి కుటుంబానికి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వాములు ఇమ్మడి రమేష్ రమేష్ గురు స్వామి,పేరబోయిన శ్రీధర్ గురుస్వామి, తుమ్మ రామకృష్ణ గురుస్వామి, కొనుపుల కుమార్ గురు స్వామి, ఆవుల ప్రశాంత్ రెడ్డి, బానాల రాజ కుమార్, కొండి మహిపాల్, ఆకుల రాజు, బత్తుల సురేందర్, నాగరాజు, రాజు, సతీష్, వేములపల్లి రాజు, తిరుపతి, రాంబాబు,రమేష్ కోడి, రామాచారి స్వామి, బోయిరి మనోహర్, ఒజ్జల కుమార్, లతోపాటు హనుమాన్ మాలాధారణ స్వాములు, రామాలయ కమిటీ సభ్యులు, భక్తులు, హిందూ బంధువులు పాల్గొన్నారు. అనంతరం రామాలయ ప్రాంగణంలో హనుమాన్ స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## విజయవాడ జైలర్ మార్పు వెనుక ప్లాన్ ఇదేనా




**విజయవాడ :**ఏపీలో కూటమి ప్రభుత్వం గేరు మారు స్తోంది. అధికారంలోకి వచ్చి ఏడా ది పూర్తవుతున్న సందర్భంగా విపక్ష వైసీపీ నేతల్ని, గతంలో వారి ప్రభుత్వంలో పనిచేసి అధికారుల్ని వరుసగా అరెస్టులు చేస్తోంది. అంతే కాదు వీరందరినీ విజయవాడ జిల్లా జైలుకు తరలిస్తోంది. అదే సమయంలో తాజాగా విజయవాడ జైలు సూపరిం టెండెంట్ ను హఠాత్తుగా మార్చేసింది. దీనిపై వైసీపీ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. జైల్లో ఉన్న వైసీపీ నేతల్ని, అధికారుల్ని వేధించేందుకే ఇలా జైలర్ ను మార్చినట్లు ఆరోపిస్తోంది.విజయవాడ జైలు అధికారులను హటాత్తుగా మార్చడం వెనుక సీఎం చంద్రబాబు రచించిన మరో భారీ కుట్ర ఉందని మాజీ ఎంపీ మార్గాని భరత్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసుల్లో అరెస్ట్ అయినా వారంతా విజయవాడ జైలులో రిమాండ్‌లో ఉన్నందున వారిని వేధించేందుకే తాము చెప్పినట్లు నడుచుకునే అధికారులను అక్కడ నియమించారన్నారు. ఒకవైపు సంబంధం లేని అంశాల్లో ప్రభుత్వ అధికారులపై తప్పుడు కేసులు బనాయించడం, మరోవైపు అక్రమ అరెస్టులతో రిమాండ్‌కు పంపి, వారిని జైలులో హింసించాలన్నదే కుతంత్రంగా కనిపిస్తోందన్నారు.రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగానే చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మార్గాని భరత్ ఆరోపించారు. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులను అరెస్ట్ చేస్తూ రాక్షసానందం పొందుతున్నారన్నారు. ఏపీలో సంక్షేమ పథకాల అమలు లేదని, మరోవైపు ప్రజల దృష్టిని మళ్ళించేందుకు అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని ఆయన విమర్శించారు. గతంలో ఒక సినీ నటిని తీసుకువచ్చి, తప్పుడు కేసులు నమోదు చేసి, చివరికి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొట్టారన్నారు.

## జగన్ కు చెప్తా వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న షాకింగ్



**అమరావతి:**ఏపీలో గత ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత వైసీపీ నేతలు క్రమంగా నోరు విప్పుతున్నారు. గతంలో తాము చేసిన తప్పిదాలు, పార్టీ చేసిన తప్పిదాలు, వాటి కారణంగా ఎదురైన పరాజ యంపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇదే క్రమంలో వైసీపీ చేసిన ఓ అతిపెద్ద తప్పిదాన్ని పార్టీ మాజీ ఎమ్మెల్యే ఒకరు ఇవాళ బయటపెట్టారు. ఆ తప్పు చేసి ఉండకపోతే మాత్రం ఇవాళ అధికారంలో కొనసాగేవాళ్లమన్నారు. ఇదే విషయం అధినేత వైఎస్ జగన్ కు కూడా చెప్తానంటున్నారు.మోడీ ఈ దేశ ప్రధాన మంత్రిగా ఉండాలని కోరుకుంటున్నట్లు వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇవాళ తెలిపారు. గత ఎన్నికల్లో బీజేపీతో కలిసి వెళ్లకుండా తప్పుచేసినట్లు ప్రసన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో బీజేపీ ఎదురుచూసినా వైసీపీ కలిసి వెళ్లకుండా తప్పు చేసిందన్నారు. బీజేపీతో ఎందుకు వెళ్లకూడదని కూడా ఆయన ప్రశ్నించారు. ఇదే విషయాన్ని అధినేత జగన్ దృష్టికి కూడా త్వరలో తీసుకెళ్తానన్నారు.బీజేపీతో కలిసి ముందుకెళ్లకుండా తాము చేసింది తప్పేనన్నారు. గత ఐదేళ్లూ పార్లమెంట్ లో లోక్ సభ, రాజ్యసభల్లో బీజేపీ తెచ్చిన ప్రతీ బిల్లుకూ తాము మద్దతు ఇచ్చినట్లు ప్రసన్న వెల్లడించారు. అటువంటి వాళ్లతో స్నేహం చేయొచ్చన్నారు. మోడీ మాటిస్తే కట్టుబడి ఉంటారన్నారు. మోడీ, అమిత్ షాకూ చంద్రబాబుపై నమ్మకం లేదన్నారు. ఇదే చంద్రబాబు మోడీ, ఆయన భార్య గురించి అసెంబ్లీలో ఎలా మాట్లాడారో అందరూ చూశారన్నారు.గతంలో అమిత్ షా తిరుమలకు వస్తే చంద్రబాబు రాళ్లు, చెప్పులు వేయించారని గుర్తుచేశారు. అలాగే గుజరాత్ లో మోడీ సీఎంగా ఉండగా ఆయన్ను హైదరాబాద్ లో అడుగు పెట్టనివ్వనని చంద్రబాబు చెప్పిన విషయం కూడా గుర్తుచేశారు. ఇన్ని చేసిన చంద్రబాబు అంటే మోడీ-షాలకు ఇష్టం లేదన్నారు. వైసీపీ బీజేపీని దూరం చేసేసుకుందన్నారు. ఆ సమయంలో పవన్ కళ్యాణ్ ముందుకొచ్చి చంద్రబాబు, మోడీల్ని కలిపారన్నారు. రాబోయే రోజుల్లో మోడీ నాయకత్వంలో దేశం ముందుకెళ్లాలని, జగన్ నాయకత్వంలో ఏపీ ముందుకు వెళ్లాలని ప్రసన్న తెలిపారు.

## ఉచిత బస్సు అమలు ముహూర్తం ప్రకటించారు



**అమరావతి:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరో కీలక ప్రకటన చేసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు కసరత్తు కొనసా గుతోంది. పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యే సమయంలో తల్లికి వందనం అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. అదే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ పైన స్పష్టత ఇచ్చారు. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు ముహూర్తాన్ని చంద్రబాబు ప్రకటించారు.ఆగస్టు 15 నుంచిఏపీ ప్రభుత్వం హామీల అమలు పైన కసరత్తు చేస్తోంది. 2025-26 వార్షిక బడ్జెట్ లో తల్లికి వందనం తో పాటుగా అన్నదాత సుఖీభవ అమలు కోసం నిధులు కేటాయించింది. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అన్నదాత సుఖీభవ మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, ఇప్పుడు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు పైన చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలో హామీ ఇచ్చిన విధంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు ప్రారంభిస్తామని చంద్రబాబు కర్నూలులో ప్రకటించారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీ అమలుకు కట్టుబడి ఉన్నామని చెప్పుకొచ్చారు.ఉచిత బస్సు పథకం అమలు పైన ప్రభుత్వం అధికారుల నుంచి నివేదిక కోరింది. క్షేత్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ఈ పథకం అమలు దిశగా కార్యాచరణ సిద్దం అవుతోంది. తాజాగా శాసన మండలిలో మంత్రి సంధ్యారాణి తాము ఇచ్చిన హామీ మేరకు మహిళలకు జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం అమలు భారం.. తీసుకోవాల్సిన చర్యల పైన అధికారుల నుంచి ప్రభుత్వం నివేదిక తీసుకుంది. పథకం అమలు పై ఆ తరువాత పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు తీరు పైన అధ్యయనం కోసం ముగ్గురు మంత్రులతో కమిటీ నియమించారు. ఇప్పటికే మంత్రులు తెలంగాణ, కర్ణాటకలో పర్యటించి ఈ పథకం అమలును పరిశీలించారు.

### మరోసారి మానవత్వం ఏపీ మంత్రి ప్రమాద బాధితుల్ని ఎలా కాపాడారంటే



**విశాఖపట్నం** :ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి వనిత మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకు న్నారు. విశాఖపట్నం తాడిచెట్లపాలెం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని చూసి ఆమె స్పందించిన తీరుకు సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.
ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. ఈరోజు ( మే 17, 2025 ) ఉదయం హోంమంత్రి అనిత ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తున్న సమయంలో తాడిచెట్లపాలెం వద్ద ఓ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడి రోడ్డుపై అచేతనంగా పడివున్నాడు. అదే సమయంలో గాయపడ్డ ఓ వృద్ధురాలు కూడా అక్కడే ఉండటం గమనించిన మంత్రి అనిత వెంటనే తన కాన్వాయ్‌ను ఆపించారు.గాయపడిన వారికి దగ్గరకు వెళ్లి స్వయంగా పరామర్శించిన ఆమె, వారికి ధైర్యం చెబుతూ.. "ఏం కాదమ్మా, మీరు బాగుపడతారు" అంటూ ఊరటనిచ్చారు. వెంటనే పోలీసులకు ఆదేశించి, బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై స్థానికులు, సామాజిక వర్గాలు హోంమంత్రిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. మంత్రిగా ఉన్నా కానీ ఒక సాధారణ మహిళగా స్పందించి క్షతగాత్రులకు అండగా నిలవడం నిజంగా అభినందనీయమని అంటున్నారు.హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత గారు మరోసారి మానవత్వం చాటారు. విశాఖపట్నం తాడిచెట్లపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగి అచేతన స్థితిలో పడిన ఓ యువకుడిని చూసి చలించిపోయారు. అటుగా ఎయిర్ పోర్ట్‌కు వెళుతున్న హోంమంత్రిగారు ఘటనని చూసి తక్షణం కాన్వాయ్‌ని

## రోడ్డున పడున్న పసిగుడ్డును చేరదీస్తే 13 ఏళ్లు అయ్యాక ఆ తల్లినే




**ఒడిశా:**ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తోన్న పలు ఘటనలు "మానవత్వాన్ని" కాలర్ పట్టుకుని ప్రశ్నించడం పక్కన పెట్టి.. రోజు రోజుకీ కరిగిపోతున్న మానవత్వం వీలైనంత తొందర్లో కనుమరుగైపోతుంది అని చెప్పినా అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది! భర్తను, ప్రియుడితో కలిపి చంపి ప్లాస్టిక్ టబ్ లో వేసి, సిమెంట్ వేసి కప్పేయడం నుంచి ఎన్నో ఎన్నో ఘటనలు! ఈ క్రమంలో తాజాగా తల్లిని చంపిన కూతురి ఘటన తెరపైకి వచ్చింది!అవును... మూడు రోజుల వయసులో ఉన్న ఓ పసిగుడ్డును రోడ్డు పక్కన వదిలివేయడంతో.. ఆమెను చూసిన ఓ మహిళ ఆ బిడ్డను దత్తత తీసుకుంది. ఇప్పటికి ఆ పసికందు వయసు 13 ఏళ్లకు చేరుకుంది. 13వ తరగతి చదువుతుంది. ఈ క్రమంలో ఇద్దరు స్నేహితులతో కలిసి తన తల్లిని చంపేసింది ఆ బాలిక. తల్లి ఆస్తి కోసమే ఆ బాలిక, తన స్నేహితులతో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టిందని తెలుస్తోంది.వివరాల్లోకి వెళ్తే... ఒడిశాలోని గజపతి జిల్లాలో 13 ఏళ్ల క్రితం రోడ్డుపక్కన 3 రోజుల పసిగుడ్డు గుక్కపట్టి ఏడుస్తుంది. ఆమెను కన్నవారు ఆ పసికందును అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఈ సమయంలో రాజ్యలక్ష్మీ కర్ అనే మహిళ.. ఆ పసికందును దగ్గరకు తీసుకుని పెంచుకుంటుంది. ఈ క్రమంలో ఆ మూడు రోజుల పసికందు ఇప్పుడు 13 ఏళ్ల బాలిక అయ్యింది. ఈ సమయంలో.. తన తల్లి ఆస్థిపై కన్నేసింది!ఈ క్రమంలో.. తన ఇద్దరు స్నేహితులు.. ఆలయ పూజారి గణేష్ రథ్ (21), దినేష్ సాహు (20)తో కలిసి గజపతి జిల్లాలోని పర్లాఖేముండి పట్టణంలోని వారి అద్దే ఇంట్లోనే హత్యచేయడానికి కుట్ర పన్నింది. ఈ సమయంలో ఏప్రిల్ 29న రాజ్యలక్ష్మికి నిద్రమాత్రలు ఇచ్చి.. ఆ తర్వాత తలదిండుతో ఆమెకు ఊపిరాడకుండా చేశారు! అనంతరం ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మరణించినట్లు వైద్యులు ప్రకటించారు!ఈ సమయంలో ఆమె బంధువులందరికీ గుండె పోటుతో మరణించిందని సమాచారం అందింది.. వారంతా చేరుకున్న అనంతరం మరుసటి రోజు భువనేశ్వర్ లోని ఆమె బంధువుల సమక్షంలో అంత్యక్రియలు జరిగాయి. ఈ సమయంలో రాజ్యలక్ష్మి అంత్యక్రియలకు భువనేశ్వర్ వెళ్లిన ఆ అమ్మాయి.. మొబైల్ ఫోన్ ను మరిచిపోయింది. ఆ ఫోన్ రాజ్యలక్ష్మి సోదరుడు ప్రసాద్ మిశ్రా కనుగొన్న రెండు వారాల తర్వాత అసలు విషయం వెలుగుచూసింది!ఈ సమయంలో.. ఆ ఫోన్ ను పరిశీలించినప్పుడు తన సోదరి హత్యకు జరిగిన ప్లాన్ అంతా ఇన్ స్టా గ్రామ్ మెసేజ్ లలో బయటపడిందంట. ఆ చాట్ లలో రాజ్యలక్ష్మిని చంపి, ఆమె బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవాలని ప్లాన్ చేసినట్లు ఉన్నాయి! దీంతో.. విషయం గ్రహించిన మిశ్ర... మే 14న పర్లాకిమిడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.
ఈ సందర్భంగా స్పందించిన గజపతి జిల్లా ఎస్పీ జతీంద్ర కుమార్ పాండా... రాజ్యలక్ష్మి, ఆమె భర్త సుమారు 14 ఏళ్ల క్రితం రోడ్డు పక్కన పడి ఉన్న పసికందును కనుగొన్నారని.. పిల్లలు లేని ఆ దంపతులు ఆ బిడ్డను తమ సొంత బిడ్డలా పెంచుకున్నారని.. ఈ క్రమంలో ఒక ఏడాది క్రితం రాజ్యలక్ష్మి భర్త మరణించారని తెలిపారు. అప్పటి నుంచి ఆమె ఒంటరిగానే అమ్మాయిని పెంచిందని తెలిపారు.
ఈ క్రమంలో... ఆమె తన కుమార్తెను కేంద్రీయ విద్యాలయంలో చదివించడానికి పర్లాకిమిడికి వెళ్లి, ఆమెను అక్కడే చేర్పించి, పట్టణంలో ఓ ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. కాలక్రమేణా.. ఆ అమ్మాయి తనకంటే చాలా పెద్దవాళ్లైన రత్, సాహులతో సంబంధంలోకి ప్రవేశించిందని చెప్పారు. అయితే.. ఈ విషయం రాజ్యలక్ష్మికి తెలిసి మందలించడంతో.. ముగ్గురూ కలిసి ఈ ప్లాన్ చేశారని తెలిపారు.అయితే.. అప్పటికే పూజారి రథ్ కు ఆ అమ్మాయి.. రాజ్యలక్ష్మి ఆభరణాలు కొన్ని ఇచ్చిందని.. అతను వాటిని సుమారు రూ.2.4 లక్షలకు తాకట్టు పెట్టాడని.. ఈ సమాజంలో రాజ్యలక్ష్మి హత్యకు ఆ అమ్మాయిని ఎక్కువగా ప్రేరేపించాడని తెలిపారు. ఈ సమయంలో నిందితుడి నుంచి 30 గ్రాముల బంగారం, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

## పాకిస్థాన్ కు గూఢచర్యం ఎవరీ యూట్యూబర్ జ్యోతి



**ఢిల్లీ:**ప్రస్తుతం భారత్ - పాక్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం జరిగినప్పటికీ.. అంతర్గతంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. పాకిస్థాన్ నిఘా సంస్థలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారనే ఆరోపణలతో ఓ యూట్యూబర్ ని అరెస్ట్ చేశారు! దీంతో.. ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
అవును... పాకిస్థాన్ కు సున్నితమైన సమాచారన్ని చేరవేస్తున్నారనే ఆరోపణలతో హర్యానాకు చెందిన ఓ ట్రావెల్ బ్లాగర్ సహా ఆరుగురు భారతీయులను అరెస్ట్ చేశారు! ఈ నెట్‌వర్క్ హర్యానాతో పాటు పంజాబ్ అంతటా విస్తరించి ఉందని.. ఇందులో పలువురు ఈ వ్యవహారాన్ని ఆర్థిక మార్గంగా భావించి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు.నిందితుల్లో ఓ యూట్యూబ్ ఛానల్ నడిపిన జ్యోతి మల్హోత్రా ఉన్నారని.. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన తర్వాత 2023లో ఆమె పాకిస్థాన్ ను సందర్శించినట్లు అధికారులు వెల్లడించారు! ఈ సమయంలో.. ఆమె న్యూఢిల్లీలోని పాక్ హైకమిషన్ లోని ఈహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్ తో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకున్నట్లు చెబుతున్నారు.అతనితో ఇటీవల ఇండోనేషియాలోని బాలికి వెళ్లిందని చెబుతున్నారు. ఈ క్రమంలో డానిష్ ద్వారా ఆమెకు పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన ఇతర ఏజెంట్లతో పరిచయం ఏర్పడింది. వీరిలో అలీ అహ్సాన్, షకీర్ అలియాస్ రాణా షాబాజ్ ఉన్నారు! ఈ క్రమంలో.. డానిష్ ని ఈ నెల 13న 'పర్సొనా నాన్ గ్రాటా'గా ప్రకటించింది భారత ప్రభుత్వం.దీంతో.. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ పట్ల సానుకూల ఇమేజ్ ప్రదర్శించే బాధ్యత జ్యోతికి ఇవ్వబడిందని చెబుతున్నారు. దానిని భారత్ కు వ్యతిరేకంగా ప్రచారం, గూఢచర్య కార్యకలాపాలకు పాకిస్థాన్ దానిని ఉపయోగిస్తోంది! ఈ మొత్తం విషయంలో జ్యోతితో సహా ఆరుగురు భారతీయ పౌరులు పాల్గొన్నట్లు గుర్తించారని అంటున్నారు.దీంతో... జ్యోతిపై భారతీయ న్యాయ సంహిత (బీ.ఎన్.ఎస్) సెక్షన్ 152, అధికారిక రహస్యాల చట్టం 1923 లోని సెక్షన్ 3, 4, 5 కింద అభియోగాలు మోపబడ్డాయని తెలుస్తోంది. దీనిపై స్పందించిన అధికారులు.

## ఇవన్నీ ప్రపంచానికి చెప్పాల్సిన విషయాలు పాక్ పై ఒవైసీ నిప్పులు



**ఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం అవకాశం దొరికినప్పుడెల్లా పాక్ పై విరుచుకుపడిపోతున్నారు ఏఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ. తాజాగా ప్రపంచ దేశాలకు కేంద్రం ప్రభుత్వం పంపుతున్న అఖిలపక్ష ప్రతినిధుల బృందాల్లోని ఒకదానిలో సభ్యుడిగా ఉన్న అసదుద్దీన్ ఒవైసీ... పాకిస్థాన్ మానవాళికి ముప్పుగా మారిందనేదే అంతర్జాతీయ సమాజానికి తన సందేశంలోని ప్రధానాంశం అని అన్నారు.
అవును... ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే విషయంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన పాకిస్థాన్ మానవాళికి ముప్పుగా మారిందనేది ప్రపంచదేశాలకు తన సందేశం అని అంటున్నారు ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ. తాజాగా పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన హైదరాబాద్ ఎంపీ... పాకిస్థాన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పాక్ చేస్తోన్న పనులను ప్రపంచానికి చెప్పాలని అన్నారు.ఇందులో భాగంగా.. పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదులు చాలా కాలంగా అమాయకులైన పౌరులను ఊచకోతకోస్తున్న విషయం ప్రపంచానికి చెప్పాల్సి ఉంటుందని అన్నారు. ఈ పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదానికి భారతదేశం అతిపెద్ద బాధితురాలని నొక్కి చెప్పారు. జియా-ఉల్-హక్ కాలం నుంచి మనందరం ఈ ఊచకోత కోయడాన్ని చూస్తున్నామని అన్నారు.
ఇదే సమయంలో.. భారత్ తో ఘర్షణ పడుతున్న సమయంలో పాకిస్థాన్ ముందుగా తనను తాను ఒక ఇస్లామిక్ దేశంగా చూపించుకోవడం మొదలుపెడుతుందని.. ఆ విషయాన్ని ఖండించాల్సిన అవసరం ఉందని. కారణం... సుమారు 20 కోట్ల మంది ముస్లింలు భారత్ లో నివసిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రపంచ దేశాలకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.భారత్ లో ప్రధానంగా మత విభజనను పెంచడం, దేశ ఆర్థికాభివృద్ధిని ఆపడం పాకిస్థాన్ ప్రధాన ఉద్దేశ్యాలని.. పాకిస్థాన్ రాజ్యం, సైన్యం ఎప్పుడూ ఇవే లక్ష్యంగా ఉంటాయని అసదుద్దీన్ స్పష్టం చేశారు. 1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత జమ్మూకాశ్మీర్ లోకి ఆక్రమణదారులను పంపినప్పటి నుంచి పాక్ కుట్రను భారత్ అర్థం చేసుకుని ఉండాల్సిందని అన్నారు.ఏది ఏమైనా... పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారతదేశపు సహనం పూర్తిగా నశించిందని తెలిపారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తూ, వారికి ఆర్థిక సహాయం చేస్తూ, ఆయుధాలు అందిస్తూ పాకిస్థాన్ ప్రపంచ మానవాళికి ముప్పుగా మారిందని అన్నారు.

## యువ నేతలకు శిక్షణ.. టీడీపీలో మీకూ అవకాశం

**అమరావతి:**టీడీపీలో కొత్త రక్తాన్ని ప్రోత్సహించే దిశగా అడుగులు వడివడిగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా యువతరాన్ని పార్టీలోకి తీసుకువచ్చేందుకు నాయకులు శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారు. నియో జకవర్గాల వారీగా యువతను ఎంపిక చేసి వారికి పార్టీపై అవగాహన కల్పించడంతోపాటు.. పార్టీ కార్యక్ర మాలకు సంబంధించి శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇదంతా కూడా.. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నారన్నది పార్టీ నాయకులు చెబుతున్న మాట.ఏంటి వ్యూహం?పార్టీలో ఇప్పటి వరకు ఉన్న నాయకులను చూస్తే.. చాలా వరకు 55ం వయసున్న వారే కనిపిస్తున్నారు. అయితే.. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో యువ ఓటర్ల సంఖ్య పెరగనుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని వారిని ఆకర్షించేలా పార్టీ కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. యువ ఓట్లను ఆకర్షించేందుకు.. యువతను రంగంలోకి దింపడం ద్వారా.. పనిని సులువు చేసుకోవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. ఈ దిశగానే యువతను ఎంపిక చేస్తున్నారు.పార్టీ తరఫున ఒక్కొక్క నియోజకవర్గంనుంచి 45-50 మంది యువకులను ఎంపిక చేసి.. మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి తీసుకువస్తున్నారు. వారికి వారం రోజుల పాటు పార్టీ పరిస్థితిపై అవగాహన కల్పిస్తు న్నారు. పార్టీ హిస్టరీ.. భవిష్యత్తు.. పార్టీకి సానుకూలంగా ఉన్న రంగాలు, ఓటు బ్యాంకు.. ప్రజాపాలన.. ఓటర్ల నాడిని పట్టుకోవడం.. ఫ్యూచర్‌లో ఎలా ఎదగాలన్న విషయంపై సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రజల ఆలోచనా విధానాలకు అనుగుణంగా పనిచేయాల్సిన తీరుపై వారిని మలుస్తున్నారు.టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువ శిక్షణకు 20 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పేర్కొంటున్నా రు. వారు పార్టీకి ఇప్పటి వరకు కార్యకర్తలుగా ఉన్నా.. లేకున్నా.. అర్హులుగానే పరిగణిస్తున్నారు. అదేసమ యంలో గ్రామీణస్థాయిలో అయితే.. కనీసం పదోతరగతి చదవిన వారిని ఎంపిక చేస్తున్నారు. పట్టణ స్థాయిలో కనీసం ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన వారిని.. ఎంపిక చేస్తున్నారు. సొంత వ్యాపారాలు ఉన్నవా రిని ఎక్కువగా ఆకట్టకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంట్రస్ట్ ఉన్నవారు.. నియోజకవర్గం ఎమ్మెల్యే ఆఫీసులో ఇచ్చేందుకు పిలుస్తారు.

## భారతీయులు ఎక్కువగా వెళ్తున్న టాప్ 3 దేశాలు ఇవే



**ఆస్ట్రేలియ:**గతేడాది భారతీయులు మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో విదేశాలకు వెళ్లారని మాస్టర్‌కార్డ్ ఎకనామిక్స్ ఇన్‌స్టిట్యూట్ విడుదల చేసిన వార్షిక నివేదిక 'ట్రావెల్ ట్రెండ్స్ 2025' వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం.. భారతీయ పర్యాటకులు అనేక రకాల టూరిస్ట్ ప్లేసులను అన్వేషిస్తున్నారు. వాటిలో అబుదాబి, హనోయి, బాలి మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఈ ప్రదేశాలకు నేరుగా విమాన కనెక్టివిటీ ఉండడం, మధ్యతరగతి ప్రజల సంఖ్య వేగంగా పెరుగుతూ ప్రయాణాలపై ఆసక్తి చూపడం దీనికి ప్రధాన కారణాలు.ఈ నివేదిక ఆసియా-పసిఫిక్ ప్రాంతం ప్రపంచంలోని టాప్ 15 సమ్మర్ వేకేషన్ ప్లేస్‌లలో ఎనిమిదింటికి నిలయంగా ఉందని పేర్కొంది. అంతేకాకుండా, అభిరుచులు, లక్ష్య-ఆధారిత ప్రేరణలు టూరిస్ట్ ఇండస్ట్రీని నడిపించే బలమైన శక్తులుగా ఉన్నాయని తెలిపింది. భౌగోళిక రాజకీయాలు, మారకపు రేట్లు కూడా పర్యాటకుల ప్రవర్తనను ప్రభావితం చేయగలవని నివేదిక పేర్కొంది.టోక్యో, ఒసాకా వేసవి ప్రయాణానికి (జూన్-సెప్టెంబర్ 2025 మధ్య) ప్రపంచంలోని టాప్ 2 ట్రెండింగ్ గమ్యస్థానాలుగా నిలిచాయి. గత స్థాయిలతో పోలిస్తే ఈ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి భారీగా పెరిగింది. 2023లో రెండో స్థానంలో ఉన్న టోక్యో, 2024లో మొదటి స్థానానికి ఎగబాకింది. పీక్ వేసవి సీజన్‌లో పర్యాటకుల్లో ఈ ప్రాంతానికి ఉన్న డిమాండ్‌ను ఇది తెలియజేస్తోంది. వియత్నాంలోని నా ట్రాంగ్ అందమైన బీచ్‌లు, అద్భుతమైన తీరప్రాంతం, సందడిగా ఉండే రాత్రి జీవితంతో ఆశ్చర్యకరంగా ఈ జాబితాలోకి ప్రవేశించింది.2024లో చాలా కాలం పాటు యెన్ బలహీనంగా ఉండటం జపాన్ పర్యాటక రంగానికి గణనీయమైన ఊతమిచ్చిందని నివేదిక తెలిపింది. ఇది దేశాన్ని సందర్శకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చింది. పర్యాటకులు సాధారణ సందర్శనల కంటే భోజనం, ప్రకృతి, ఆరోగ్యం వంటి వాటికి ప్రాధాన్యతనిస్తున్నారని తేలింది. మంచి అనుభవాల కోసం వారు ఆసక్తి చూపుతున్నారు. ఇండోనేషియాలోని బాలిలో ప్రసిద్ధ బాబి గులింగ్ పేరుగాంచిన గియానార్, న్యూజిలాండ్‌లోని క్వీన్స్‌టౌన్ ప్రపంచ స్థాయి ఆహార హాట్‌స్పాట్‌లుగా నిలిచాయని నివేదిక పేర్కొంది.క్రీడా పర్యాటకం కూడా నిలకడగా పెరుగుతోంది. ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్, లాస్ ఏంజిల్స్‌లోని బేస్‌బాల్ ప్రపంచ సిరీస్ గణనీయ సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించాయి. షోహీ ఒహ్తాని ప్రపంచ సిరీస్‌లో అరంగేట్రం చేయడంతో జపాన్ నుంచి వచ్చిన పర్యాటకుల సంఖ్య ఏకంగా 91 శాతం పెరిగింది. ఇది క్రీడలకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆదరణను తెలియజేస్తోంది. భారతీయుల్లో పెరుగుతున్న విదేశీ ప్రయాణాల ధోరణి దేశ ఆర్థికాభివృద్ధికి నిలుస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మోడీ ప్రభుత్వానికి తగిలిన బంపర్ లాటరీ..



**ఢిల్లీ:**ఈసారి కేంద్రానికి నిజంగా పండగే. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో ఏకంగా 3 లక్షల కోట్ల రూపాయల చెక్కు ఇవ్వబోతోందట. ఆర్బీఐ తన బోర్డు మీటింగ్‌లో ఈ మొత్తాన్ని ప్రభుత్వానికి డివిడెండ్‌గా ఇవ్వడానికి ఓకే చెప్పే అవకాశం ఉంది. ఒకవేళ ఇది జరిగితే, కేంద్ర ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో డబ్బు అందుతుంది. ముఖ్యంగా ఇప్పుడు ప్రభుత్వం 12 లక్షల వరకు ఆదాయానికి పన్ను లేదు అని చెప్పిన టైంలో పన్నుల ద్వారా వచ్చే డబ్బు తగ్గే అవకాశం ఉంది. కాబట్టి ఈ డివిడెండ్ ప్రభుత్వానికి చాలా ఉపయోగపడుతుంది. అసలు ఈ డివిడెండ్ ఎలా ఇస్తారు..దాని వెనుక ఉన్న లెక్కలేంటి, మార్కెట్‌లో దీని గురించి ఎలాంటి వార్తలు వస్తున్నాయో తెలుసకుందాం.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బోర్డు మీటింగ్ మే 23న జరగనుంది. ఈ మీటింగ్‌లో బ్యాంకు బ్యాలెన్స్ షీట్‌ను పరిశీలిస్తారు. అంతేకాకుండా, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మిగులు నిధులను ప్రభుత్వానికి ఇవ్వడం గురించి కూడా నిర్ణయం తీసుకుంటారు. ఈ మొత్తం దాదాపు 3 లక్షల కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. పోయినసారి ఇచ్చిన డివిడెండ్ కంటే ఇది దాదాపు 50 శాతం ఎక్కువ. ఫస్ట్ బ్యాంక్ ఎకనామిస్ట్ గౌరా సేన్ గుప్తా చెప్పిన దాని ప్రకారం, డివిడెండ్ 2.6 లక్షల కోట్ల నుండి 3 లక్షల కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు.డివిడెండ్ ఎలా నిర్ణయిస్తారు?

ఆర్బీఐ బోర్డు మే 15న ఆర్థిక నిల్వల గురించి ఒక మీటింగ్ కూడా నిర్వహించింది. మిగులు నిధులు లేదా డివిడెండ్‌ను నిర్ణయించడంలో ఇది చాలా ముఖ్యం. ఆర్బీఐ విధానాన్ని 2019లో మొదలుపెట్టింది. ఒక కమిటీ సూచనల ప్రకారం, రిస్క్ కోసం ఉంచే నిధులను బ్యాలెన్స్ షీట్‌లో 6.5 శాతం నుండి 5.5 శాతం మధ్యలో ఉంచాలని నిర్ణయించారు. అంతే కాకుండా, ఈ డివిడెండ్ అనేది వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంపై కూడా ఆధారపడి ఉంటుంది. ఆర్థిక వ్యవస్థ ఎలా పనిచేస్తుందో చూసి, దాని ప్రకారం నిధులను ఎంత ఉంచాలో బోర్డు నిర్ణయిస్తుంది. ఆర్థిక వ్యవస్థ ఉంటుంది.

# బిల్డింగ్ ఎక్కిన పొక్లెయినర్ ఎలా నబ్బా




**హైదరాబాద్ :**భాగ్యనగరంలో ఓ వింత దృశ్యం స్థానికులను, అటుగా వెళ్లే వాహనదారులను తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎప్పుడూ నేలపై భారీ పనులు చేసే, మట్టి తవ్వకాలు, కూల్చివేతల్లో కీలక పాత్ర పోషించే భారీ పొక్లెయినర్ ఒకటి, ఓ ఎత్తైన భవనంపైకి ఎలా ఎక్కిందో చూసి అంతా నివ్వెరపోతున్నారు. ఇది ఏదో మ్యాజిక్ షోలో భాగమా లేక నిర్మాణ అద్భుతమా అని చర్చించుకుంటున్నారు.ఈ అసాధారణ దృశ్యం హైదరాబా ద్‌లోని బంజారాహిల్స్ ప్రాంతంలో వెలుగుచూసింది. బంజారాహిల్స్ రోడ్ నంబరు 10లోని రెయిన్‌బో హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనంపై ఈ భారీ యంత్రం దర్శనమిచ్చింది. సాధారణంగా రోడ్లపైనో, నిర్మాణ స్థలాల్లోనో కనిపించే పొక్లెయినర్, అంత ఎత్తులో ఉన్న భవనంపై కూర్చుని ఉండటం చూసి అటుగా వెళ్తున్న వాహనదారులు తమ వాహనాలను నిలిపి మరీ ఆసక్తిగా గమనిస్తున్నారు. కొంతమంది ఈ దృశ్యాన్ని తమ మొబైల్ ఫోన్లలో ఫోటోలు, వీడియోలు కూడా తీసుకుంటున్నారు.కూల్చివేత పనుల కోసమే..అయితే, ఈ పొక్లెయినర్ భవనంపైకి ఎలా వెళ్లిందనే దానిపై స్థానికులు ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ భవనాన్ని కూల్చివేసే పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, ఆ కూల్చివేత ప్రక్రియను సులభతరం చేసేందుకు ఈ భారీ యంత్రాన్ని భవనం పైభాగానికి చేర్చినట్లు తెలిసింది. కూల్చివేత పనులు దిగువ అంతస్తుల నుంచి కాకుండా, పై అంతస్తుల నుంచి ప్రారంభించేందుకు ఇలా చేశారని సమాచారం.క్రేన్ సహాయంతో తరలింపు..మరి ఇంత భారీ యంత్రాన్ని అంత ఎత్తుకు ఎలా తీసుకెళ్లారనే ప్రశ్నకు సమాధానంగా.. సుమారు 150 టన్నుల వరకు బరువును మోయగల సామర్థ్యం కలిగిన ఒక భారీ క్రేన్ సహాయంతో ఈ పొక్లెయినర్‌ను అత్యంత జాగ్రత్తగా భవనం పైఅంతస్తుల్లోకి చేర్చినట్లు తెలుస్తోంది. ఇలాంటి భారీ యంత్రాలను పైకి తరలించడం నిపుణులైన సిబ్బందికి మాత్రమే సాధ్యమయ్యే పని. భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఈ ప్రక్రియను పూర్తి చేశారు.షాక్ నుంచి ఆశ్చర్యంలోకి..నిజానికి, భవనాల కూల్చివేత పనుల్లో భారీ యంత్రాలను ఉపయోగించడం కొత్తేమీ కాదు. కానీ, నేలపై ఉండి పనులు చేసే పొక్లెయినర్‌ను ఒక భవనంపైకి తరలించడం చాలా మందికి కొత్త అనుభూతినిచ్చింది. రోడ్డుపై ప్రయాణిస్తూ అకస్మాత్తుగా ఓ భవనంపై భారీ యంత్రం కనిపించడంతో మొదట షాకైనా, అది కూల్చివేత పనుల కోసమేనని తెలియడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ దృశ్యం ప్రస్తుతం బంజారాహిల్స్‌లో అందరి దృష్టిని ఆకర్షిస్తూ చర్చనీయాంశంగా మారింది. త్వరలోనే ఈ భవనం కూల్చివేత పనులు ప్రారంభం కానున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆకట్టుకోవడం ఖాయం.

# కాంగ్రెస్ - బీజేపీ మధ్యలో శశిథరూర్ రాహుల్ పై అసూయ కామెంట్స్



**ఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ పై భారత్ అన్ని రకాల చర్యలకు ఉపక్రమిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన చర్యల్లో భాగంగా పలు నిర్ణయాలు తీసుకున్న భారత్.. ఆపరేషన్ సిందూర్ అనే సైనిక చర్యకు దిగింది. పాక్ లోని ఉగ్రవాదులకు తన రియాక్షన్ ని హై సౌండ్ తో చెప్పింది.. పాకిస్థాన్ లో రీసౌండ్ రప్పించింది.అయితే.. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఈ నెల 10 సాయంత్రం 5 గంటల తర్వాత కాస్త సద్దుమణిగాయి. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదిరింది. మరోపక్క పాక్ పై తీసుకుంటున్న దౌత్య పరమైన చర్యల్లో భాగంగా.. భారత ప్రతినిధుల బృందాలను విదేశాలకు పంపేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే.ఇందులో భాగంగా.. ఉగ్రవాదులను పెంచిపోషిస్తోన్న పాక్ వైఖరిని ప్రపంచానికి చెప్పాలని.. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచదేశాలకు వివరించాలని భావించిన కేంద్రం.. దీనికోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆ బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లు ప్రకటించింది. ఈ సమయంలో ఓ ఆసక్తికర పరిణామం తెరపైకి వచ్చింది.అవును... పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచానికి వివరించడం కోసమని భారత ప్రభుత్వం ఏడు బృందాలను పంపబోతోంది. ఈ అఖిలపక్ష బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను ప్రకటించింది. అయితే.. ఇందులో కాంగ్రెస్ పార్టీ తమవైపు నుంచి ప్రతిపాదించిన పేర్లు కాకుండా.. శశిథరూర్ పేరు ప్రకటించింది కేంద్రం. ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది.వాస్తవానికి పాక్ ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజుజు ఈ నెల 16న కోరగా.. కాంగ్రెస్ పార్టీ తరుపున రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో మాజీ కేంద్రమంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్ సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగోయ్ ఉన్నారు!అయితే... ఈ రోజు కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో ఆ నలుగురి పేర్లు లేవు. కానీ.. ఎంపీ శశిథరూర్ పేరు ఉంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరుపున ఆయన పేరును బీజేపీ కన్సాం చేసింది. దీనిపై శశిథరూర్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు.ఇందులో భాగంగా... తాజా పరిణామల నేపథ్యంలో దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భంగా అక్కడ నా అవసరం ఉంటే నేను అందుబాటులో ఉంటాను.. జైహింద్ అని రాసుకొచ్చారు.ఇలా కాంగ్రెస్ పార్టీ అధిష్టాణం పేరు ప్రతిపాదించకపోయినా.. నేరుగా కేంద్రం తన పేరు ప్రతిపాదించడంపై... "తాను సిద్ధం, జైహింద్" అని థరూర్ స్పందించడంతో... వాట్ నెక్స్ట్? అనే విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.దీనిపై స్పందించిన బీజేపీ... శశిథరూర్ వాగ్ధాటిని, ఐక్యరాజ్యసమితి అధికారిగా ఆయనకున్న సుదీర్ఘ అనుభవాన్ని, విదేశాంగ విధాన విషయాలపై ఆయనకున్న లోతైన అంతర్ దృష్టిని ఎవరూ కాదనలేరని.. అయితే, కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రాహుల్ గాంధీ.. కీలక అంశాలపై భారత్ వైఖరిని వివరించడానికి విదేశాలకు పంపబడుతున్న అఖిల పక్ష పార్టీల ప్రతినిధుల బృందాలకు ఆయనను నామినేట్ చేయకూడదని ఎందుకు ఎంచుకున్నారు.. ఇది అభద్రతా భావమా.. లేక, అసూయా అని ప్రశ్నించింది!వీరి నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల పాటు ఐదు దేశాలకు వెళ్తాయి. ఇందులో భాగంగా.. మే 22న విదేశాలకు బయలుదేరిన ఈ బృందాలు జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వీరు.. ఉగ్రవాదానికి పాకిస్థాన్ ఏ విధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని చెప్పనున్నారు.ఇదే సమయంలో.. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ ఎలా చేపట్టిందీ వివరించడంతోపాటు.. ఆపరేషన్ సమయంలో ఉగ్రస్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని.. పౌరులకు ఎలాంటి హానీ కలిగించలేదనే విషయాన్ని స్పష్టం చేయనుంది.

# తన 'స్టాండ్'లోకి తానే సిక్స్ కొడితే వాంఖడేలో రోహిత్ వండర్



**హైదరాబాద్ :**వాంఖడే.. ఈ పేరు ఎపుడు విన్నా భారత క్రికెట్ అభిమానుల గుండె పులకించిపోతుంది.. కెప్టెన్ ధోనీ కొట్టిన సిక్స్ తో ప్రపంచ విజేతగా నిలిచిన సందర్భం తలచుకుంటేనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. సునీల్ గావస్కర్, సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ.. ఇలా ఎందరో దిగ్గజ క్రికెటర్లను అందించింది ఈ మైదానం. మరెందరో మేటి క్రికెటర్లూ ఇక్కడినుంచి వచ్చి దేశానికి సేవలందించారు.మొన్న సునీల్ గావస్కర్ పేరిట ప్రధాన కార్యాలయంలో బోర్డ్ రూమ్ ఏర్పాటు చేసి బీసీసీఐ అతడిని గౌరవించగా.. తాజాగా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో ఓ స్టాండ్ ను ప్రారంభించారు. దీని ఆవిష్కరణకు తల్లిదండ్రులు, భార్యా పిల్లలతో హాజరయ్యాడు రోహిత్ శర్మ. ఈ సందర్భానికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.తాజాగా టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చిన రోహిత్ ను ముంబై క్రికెట్ సంఘం ఘనంగా సన్మానించింది. వాంఖడేలో రోహిత్ స్టాండ్ ను మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, రోహిత్ తల్లిదండ్రులు పూర్ణిమాశర్మ, గురునాథ్ శర్మలు ఆవిష్కరించారు.వాంఖడేలో గావస్కర్, సచిన్ తో పాటు వినూ మన్కడ్, దిలీల్ వెంగ్ సర్కార్ పేర్లతో ఇప్పటికే స్టాండ్ లు ఉన్నాయి. తాజాగా రోహిత్ తో పాటు ఎన్సీపీ చీఫ్, రాజకీయ శిఖరం శరద్ పవార్, టీమ్ ఇండియా మాజీ ఆటగాడు అజిత్ వాడేకర్ పేరిట స్టాండ్లు ఏర్పాటు చేశారు.దిగువ మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన రోహిత్ శర్మ.. క్రికెట్ లో ఎంతో ఎత్తుకు ఎదిగాడు. దేశానికి టి20 ప్రపంచ కప్, చాంపియన్స్ ట్రోఫీ అందించాడు. వన్డే ప్రపంచ కప్, టెస్టు చాంపియన్ షిప్ లో ఫైనల్స్ కు తీసుకెళ్లాడు. అయితే, ఈ స్థాయికి ఎదిగేందుకు అతడు ఎంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. అయినా రోహిత్ క్రికెట్ పట్ల తన ఆపేక్షను వదులుకోలేదు. కాగా, తమ కుమారుడి పేరిట స్టాండ్ ను ఆవిష్కరించిన రోహిత్ తల్లిదండ్రులు భావోద్వేగాన్ని ఆపుకోలేకపోయారు.ఇక రోహిత్ సైతం తన స్టాండ్ ప్రత్యేకతను వివరించాడు. సరిగ్గా రైల్ స్టేషన్ దిగి లోపలకు వచ్చే ప్రదేశంలో తన స్టాండ్ ఉందని.. వాంఖడేను చూసిన ప్రతిసారీ తనకెంతో భావోద్వేగంగా ఉంటుందని చెప్పాడు.ఇక ప్రస్తుత ఐపీఎల్ సీజన్ శనివారం నుంచి తిరిగి మొదలుకానుంది. ముంబై ఇండియన్స్ 14 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్ తో ఈ నెల 21న మ్యాచ్ ఆడనుంది. దీంట్లో గెలిస్తే ప్లేఆఫ్స్ చేరుతుంది. మరి ఈ మ్యాచ్ లో రోహిత్ తన పేరిట ఉన్న స్టాండ్స్ లోకి సిక్స్ కొడతాడా..? బహుశా గావస్కర్, సచిన్ లకూ ఈ అవకాశం వచ్చి ఉండకపోవచ్చు.

# పునరుత్పత్తి కోసం 51 రోజుల్లో 1000కి.మీ. జర్నీ చేసిన తాబేలు

**హైదరాబాద్ :**మాతృత్వ మధురిమ అని చెప్పలేం కానీ.. తన సంతానాన్ని క్షేమంగా చూసుకునేందుకు ఒక తల్లి పడే ఆరాటంలో భాగంగా ఈ ప్రక్రియను చెబితే బాగుంటుంది. ఆలివ్ రిడ్లే తాబేళ్ల జీవన విధానం భిన్నంగా ఉండటం తెలిసిందే. పునరుత్పత్తిలో భాగంగా గుడ్లు పెట్టేందుకు వీలుగా.. అనువైన ప్రదేశాన్ని ఎంచుకునేందుకు వందలాది కిలోమీటర్లు అలుపు ఎరగని రీతిలో ప్రయాణించే వైనం తెలిసిందే. ఈ తాబేళ్ల మీద పరిశోధనలు చేస్తున్న కొందరు తాజాగా కొన్ని ఆసక్తికర అంశాల్ని గుర్తించారు.ఆలివ్ రిడ్లేల జీవన విధానంపై పరిశోధనలు చేస్తున్న టీం.. వాటికి జియో ట్యాగ్ లు కట్టటం ద్వారా.. అవి ఎప్పుడు ఎక్కడకు ఎలా ప్రయాణిస్తున్నాయి? లాంటి అంశాల్ని పరిశోధిస్తున్నారు. ఈ క్రమంలో ఒక తాబేలు ఒడిశాలోని కేంద్రపడ జిల్లా గహీర్ మర్ వద్ద సముద్రంలో ప్రయాణాన్ని షురూ చేసింది. 51 రోజుల సుదీర్ఘ ప్రయాణం అనంతరం అది ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరుకుంది. ఇందుకోసం సదరు తాబేలు వెయ్యి కిలోమీటర్ల దూరం ప్రయాణించటం గమనార్హం.ఒడిశాలో తన జర్నీ మొదలు పెట్టిన ఈ తాబేలు.. శ్రీలంక.. తమిళనాడు.. పుదుచ్చేరి మీదుగా ఆంధ్రప్రదేశ్ కు చేరినట్లుగా గుర్తించారు. అంతేకాదు.. నాలుగేళ్ల క్రితం మరో తాబేలుకు జియో ట్యాగ్ చేయగా.. సదరు తాబేలు పునరుత్పత్తి (గుడ్లు పెట్టేందుకు) కోసం 3500 కి.మీ. ప్రయాణించి ఇటీవల మహారాష్ట్రలోని రత్నగిరి తీరానికి వచ్చినట్లుగా గుర్తించారు.



## మార్పు తీసుకుని రావడానికి ప్రయత్నిస్తోన్న టీటీడీ



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారిని దర్శించుకోవడానికి దేశం నలు మూలల నుంచి వచ్చే భక్తులతో క్రిక్కిరిసిపోతోంది. శుక్రవారం నాడు 70,970 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 33,871 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 2.56 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. క్రష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 16 నుంచి 18 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- స్వచ్ఛాంధ్ర మిషన్ లో భాగంగా తిరుమలలో స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమం ఏర్పాటైంది. స్థానిక బాలాజీ నగర్ లో టీటీడీ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీటీడీ అదనపు కార్యనిర్వహణాధికారి సీహెచ్ వెంకయ్య చౌదరి దీనికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.తిరుమల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, స్థానికులు, భక్తులు ఈ విషయాన్ని గుర్తుంచుకుని, స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ తిరుమల కార్యక్రమానికి సహకరించాలని కోరారు. స్థానికులకు పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వారితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రోజూ లక్షలాదిమంది విచ్చేసే తిరుమల క్షేత్రంలో పరిశుభ్రత కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానికులపై ఉందని వెంకయ్య చౌదరి అన్నారు. స్థానికులు వ్యాపారం చేసే క్రమంలో స్వచ్ఛతకు తిలోదకాలు ఇవ్వకుండా భక్తులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందిచాలని సూచించారు. వేసవిలో భక్తులకు దుకాణాల వద్ద విరివిగా మంచినీరు అందించాలని కోరారు.స్థానికులు పరిసరాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. టీటీడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలంటే స్థానికుల సహకారం తప్పనిసరి అని తెలిపారు. స్థానికులందరూ కూడా టీటీడీ మార్గదర్శకాలను పాటిస్తూ స్వచ్ఛ తిరుమలలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.ఇదివరకు చేపట్టిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ తిరుమల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనుల గురించి వివరించారు.

## జగన్ వల్లే సంకనాకిపోయాం వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు షాకింగ్



**అమరావతి:**ఏపీలో ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా పనిచేసిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇవాళ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వంలో తమకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తాజాగా లిక్కర్ స్కాంలో అధికారుల వరుస అరెస్టులపై ఆయన ఇవాళ స్పందించారు. గతంలో జగన్ చేసిన తప్పేంటో ఆయన రెండు ముక్కల్లో చెప్పేశారు.జగన్ మంచితనం కారణంగానే తాము అధికారాన్ని కోల్పోయామని వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. మనం మంచి చేశాం.. పైన దేవుడు ఉన్నాడు.. కింద ప్రజలున్నారని జగన్ చెప్పాడు. కానీ.. మధ్యలో మోసకారి చంద్రబాబు ఉన్నాడని తెలుసుకోలేకపోయాడన్నారు. చంద్రబాబు కుయుక్తుల్ని అర్థం చేసుకోవడంలో జగన్ వైఫల్యం వల్లే తాము సంకనాకిపోయాం అంటూ రాచమల్లు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పవర్ కోసం, డబ్బు కోసం ప్రాకులాడి ఉండి ఉంటే.. మళ్లీ వైసీపీ అధికారంలోకి వచ్చేదన్నారు.

వైసీపీ హయాంలో మద్యం స్కాం పేరుతో రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయరెడ్డి, జగన్ మాజీ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి అరెస్ట్ కుట్రపూరితమని రాచమల్లు ఆరోపించారు. వైయస్ జగన్ కి అండగా ఉంటే ఓర్చుకోలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లకు రక్షణ లేదని ఆయన విమర్శించారు. అక్రమ కేసులతో ఉన్నతాధికారులను వేధిస్తున్నారని,ఏపీలో పనిచేయాలంటే భయపడే పరిస్థితి తీసుకొచ్చారని రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ మంచితనం కారణంగానే మేము అధికారాన్ని కోల్పోయాం మనం మంచి చేశాం.. పైన దేవుడు ఉన్నాడు.. కింద ప్రజలున్నారని జగన్ చెప్పాడు. కానీ.. మధ్యలో మోసకారి చంద్రబాబు ఉన్నాడని తెలుసుకోలేకపోయాడుజగన్ పవర్ కోసం.. డబ్బు కోసం ప్రాకులాడి ఉండి ఉంటే.. మళ్లీ వైసీపీ అధికారంలోకి వచ్చేదిరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న లిక్కర్ పాలసీ ద్వారా కోట్లాధి రూపాయలు అక్రమంగా అమరావతిలోని చంద్రబాబు కరకట్ట ప్యాలెస్‌కు చేరుతున్నాయని ఆయన ఆరోపించారు. ప్రతిఏటా నారావారి లిక్కర్ కమీషన్లు అక్షరాలా రూ.2,200 కోట్లు అన్నారు. డిస్టిలరీల నుంచి ఏడాదికి రూ.1000 కోట్లు సీఎం చంద్రబాబుకు, లిక్కర్ షాప్‌ల నుంచి ఆయన కుమారుడు నారా లోకేష్‌కు రూ.1200 కోట్లు ముడుపులు అందుతున్నాని ఆరోపించారు. అయిదేళ్లలో ఏకంగా రూ.10వేల కోట్లకు పైగా లిక్కర్ ద్వారా దండుకుంటూ అతిపెద్ద స్కామ్‌ను నడిపిస్తున్న ఘనులు తండ్రీకొడులని ఫైర్ అయ్యారు.

# ఉపాధ్యాయుల అల్టిమేటం పోరుబాట





**అమరావతి:**ఏపీలో ఉపాధ్యాయ సంఘాలు పోరుబాటకు దిగాయి. నిరసనల కార్యాచరణ ఖరారు చేసాయి. జీవో 117కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన జీవో 21లోనూ అసంబద్ధ నిర్ణయాలు ఉన్నాయని ఉపా ధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. వాటిని తాము వ్యతిరేకించినా పాఠశాల విద్యాశాఖ ఏకపక్షంగా వాటిపై నిర్ణయం తీసుకుందని ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో, పోరుబాట మొదలు పెట్టినట్లు సంఘాల నేతలు వెల్లడించారు.నిరసనలకు పిలుపుఉపాధ్యాయ సంఘాలు నిరసనలకు దిగుతున్నాయి. ఇటీవల హేతుబద్ధీకరణ జీవోలు జారీచేసిన నేపథ్యంలో తాజాగా పాఠశాల విద్యాశాఖ అధికారులు నిర్వహించదలచిన సమావేశాన్ని గుర్తింపు పొందిన సంఘాలు మూకుమ్మడిగా బహిష్కరించాయి. యూటీఎఫ్, ఎస్టీయూ, ఏపీటీఎఫ్-257, ఏపీటీఎఫ్-1938, పీఆర్‌టీయూ, ఏపీయూఎస్, ఆప్టా, వైఎస్ ఆర్‌టీఏ, పీహెచ్‌ఎంఏ సంఘాలు ఐక్య వేదికగా ఏర్పడి ఉమ్మడి కార్యాచరణ ప్రకటించాయి. నూతన సంస్కరణలకు నిరసనగా ఈనెల 21న ఉమ్మడి జిల్లాల డీఈవోల కార్యాలయాల ముట్టడి, 23న పాఠశాల విద్య డైరెక్టర్ డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటించాయి. ఆ తర్వాత మిగిలిన ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని వెళ్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తేల్చి చెప్పాయి.

ఇకపై చర్చలంటూ నిర్వహిస్తే కేవలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి సమక్షంలోనే జరగాలని స్పష్టంచేశాయి. ఇక నుంచి జరిగే చర్చలకు హాజరుకాబోమని ఆ సంఘాల నాయకులు స్పష్టంచేశారు. గత 30 వారాలుగా సంఘాల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నా, తాము లేవనెత్తిన అంశాలను పరిగణలోకి తీసుకోకుండా జీవోలను విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117 వల్ల మూడు లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయా రని, ఈ ప్రభుత్వం కూడా అవే విధానాలను కొనసాగిస్తోందని విమర్శించారు.

## నారా లోకేష్ కోసం 172 కోట్లతో స్పెషల్ హెలికాప్టర్



**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో ప్రజాధనాన్ని విపరీతంగా దుర్వినియోగం చేసిందని గతంలో విపక్షంలో ఉన్న కూటమి పార్టీలు పదే పదే ఆరోపించేవి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ కూడా అవే ఆరోపణలు చేస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ కోసం రూ.172 కోట్ల ఖర్చుతో కొత్త హెలికాప్టర్ కొనుగోలు చేసినట్లు వైసీపీ ఆరోపణలు గుప్పిస్తోంది. లోకేష్ షికార్ల కోసమే ఈ హెలికాప్టర్ కొన్నట్లు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.మంత్రి నారా లోకేష్ కోసం రూ.172 కోట్లు దుర్వినియోగం చేసి హెచ్ 160 కొత్త హెలికాప్టర్ ను ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఇవాళ స్వయంగా ఆయనే స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ లో క్లారిటీ ఇస్తూ ఓ పోస్టు పెట్టారు. ఇందులో వైసీపీ చేస్తున్న ప్రచారం ఫోటోను కూడా తన ట్వీట్ కు లోకేష్ జత చేశారు. ఇందులో సదరు హెలికాప్టర్ కమింగ్ సూన్ అంటే త్వరలో అందుబాటులోకి వస్తుందని వైసీపీ తెలిపింది.దీనిపై ఘాటుగా స్పందించిన మంత్రి లోకేష్.. కొనుగోలు చెయ్యడానికి నీలా కొట్టేసిన డబ్బు నా దగ్గర లేదు జగన్ రెడ్డి గారు! ఫేక్ రాతలకు బహుమతి గా ప్రజలు 11 సీట్లు ఇచ్చినా మీ బుద్ధి మారడం లేదంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తద్వారా వైసీపీ ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని ఆయన తేల్చిచెప్పేశారు. దీంతో లోకేష్ కోసం తేలిపోయింది.

## బీఆర్ఎస్‌లో చీలిక ఖాయమన్న బీజేపీ నేత



**హైదరాబాద్, మే 17:** బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట నడుస్తోందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావ్ నేతృత్వంలో బీఆర్ఎస్ చీలిక దిశగా అడుగులు వేస్తోందన్నారు. పది మంది ఎమ్మెల్యేలు వెళ్లిపోతే బీఆర్ఎస్ఎల్పీ చీలిపోతుందన్నారు. తండ్రీ, కొడుకు, కూతురు, అల్లుడు మధ్య విబేధాలు ఉన్నాయని తెలిపారు. రజితోత్సవ సభలో కేటీఆర్‌దే పెత్తనమని.. కవిత,హరీష్ రావులకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదని తెలిపారు. హరీష్, కవితలు డమ్మీగా మిగిలారని అన్నారు. వివిధ కారణాలతో కేసీఆర్ క్రియాశీలకంగా ఉండటం లేదని.. సభలో కూడా అంత యాక్టీవ్‌గా లేరన్నారు.తన తరువాతి బీఆర్ఎస్ చీఫ్ కేటీఆర్ అని పరోక్షంగా ఇండికేషన్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. డీఫాల్ట్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ కొనసాగుతున్నారని.. కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారన్నారు. సభలో తండ్రీకొడుకులు కీలకంగా వ్యవహరించారని అన్నారు. కవిత, హరీష్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. కవిత ఒంటరి అయ్యిందని... ఆదిపథ్య పోరు తారా స్థాయికి చేరిందని పేర్కొన్నారు. కవిత తీసుకున్న తెలంగాణ తల్లి మార్పు, పూలే విగ్రహం ఏర్పాటుకు పార్టీ నుంచి మద్దతు రాలేదన్నారు. మహిళా సమానత , సామాజిక తెలంగాణ సాధన అంశంలో బీఆర్ఎస్ విఫలమైందన్న వ్యాఖ్యలు వ్యూహాత్మకమే అని వెల్లడించారు. పదవులు, ఆస్తులు అన్నీ కేటీఆర్ కేనా అంటూ లేఖాస్త్రంలో కవిత తిరుగుబాటు చేశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనపై కవిత విమర్శలు చేస్తున్నారని.. కేసీఆర్‌కు రాసిన లేఖ త్వరలోనే బయటపెట్టే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఉద్యమంలో జాగృతి కృషి ఉందని.. వాస్తవాలు బయటపెట్టాలని కవిత అనుకుంటున్నట్లు తెలిపారు. కేటీఆర్‌కే అన్ని ఇస్తుండటంతో కవిత తిరుగుబాటు జెండా ఎగురవేశారన్నారు.తనను రాజకీయంగా అణిచి వేసేందుకు కేటీఆర్ కుట్ర చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారని వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ ప్రశ్నల వర్షం



**ఆదిలాబాద్:** ఆదివాసీ, గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను జిల్లాలకు పంపకుండా ఐదారు నెలలుగా రేవంత్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ అన్నారు. ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ కార్యకలాపాలకు వాడుకుంటుందని ఆరోపించారు. అలాగే అత్యంత పేదవారైన ఆదివాసీల కోసం ఇచ్చిన ఇళ్లను వారు నిర్మించుకున్నారని.. వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కూడా ఆదివాసీ, గిరిజనులకు ఇవ్వడం లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ మండిపడ్డారు.ఆదివాసీ విద్యార్థుల స్కాలర్ షిప్ కోసం గత అక్టోబర్‌లోనే కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినా నిధులను రేవంత్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ ప్రశ్నించారు. విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడానికి, స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని తెలిపారు. ఆ నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.300 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇవే కాకుండా ఆదివాసీ గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం కేటాయించిన నిధులు కూడా విడుదల చేయలేదని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన నిధులను ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. గిరిజన, ఆదివాసీలను ఎంత మోసం చేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. సోమవారంలోగా ఈ నిధులను తక్షణమే విడుదల చేయాలని బీజేపీ ఆదిలాబాద్ ఎంపీ నగేష్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నేతలను అదుపులో పెట్టుకోవాలి: రాంచందర్‌రావుకాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం అయితే బీజేపీ కార్యాలయం వద్ద బందోబస్తు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నేత రాంచందర్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ నేతలను అదుపులో పెట్టుకోవాలని.. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ కార్యాలయం మీద దాడులు చేస్తారా అని నిలదీశారు. కాంగ్రెస్ కార్యకర్తల విధానం మారకపోతే గాంధీభవన్ కూడా ఉండదని వార్నింగ్ ఇచ్చారు. ఎక్కడో ఏదో జరిగితే ఇక్కడ బందోబస్తు ఏమిటని ప్రశ్నించారు. ఎప్పుడూ లేని కల్చర్‌ను తెలంగాణకు తీసుకుని రావడం మంచిది కాదని రాంచందర్ రావు హితవు పలికారు.

## మంత్రివర్గ విస్తరణపై మహేష్ గౌడ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్



**నిజామాబాద్:** మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈనెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగు తోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలపై మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరికీ రూ.10వేలు వేసిన మోదీ ప్రభుత్వం..



**హైదరాబాద్ :** టెక్నాలజీ పెరిగిన కొద్దీ ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ పోస్టులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇదే సమయంలో మోదీ ప్రభుత్వం కొత్తగా ఓ స్కీమ్ ప్రారంభి ంచిందని సోషల్ మీడియా పోస్ట్ వెలుగు లోకి వచ్చింది. అందులో మోదీ ప్రభుత్వం కొత్తగా ఓ ప్రాజెక్టు ఆరంభించినట్లు ప్రభుత్వ వెబ్‌సైట్ మాదిరిగా ఉన్న ఓ సైట్ తెలిపింది. దీని ద్వారా ప్రతి ఒక్కరూ రోజూ రూ.10 వేలు సంపాదించవచ్చని వెల్లడించారు. ఈ క్రమంలో రిజిస్టర్ చేసుకోవాలని, మీ వివరాలను నమోదు చేయాలని కోరింది. ఇప్పటికే అనేక మందికి డబ్బులు వచ్చాయని పేర్కొన్నారు. ఇది తెలిసిన అనేక మంది అకౌంట్లు చెక్ చేసుకునేందుకు ఏటీఎం కేంద్రాలకు పరుగులు తీశారు.వ్యక్తిగత వివరాలు..ఈ క్రమంలోనే నకిలీ వార్తలు, పుకార్లను ఆపడానికి ప్రభుత్వ స్థాయిలో పనిచేసే %బూ×దీ% ఫ్యాక్ట్ చెక్ బృందం ఈ పోస్టుకు సంబంధించిన వెబ్‌సైట్ నకిలీదని ప్రకటించింది. ఇలాంటి వాటి విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అటువంటి వెబ్‌సైట్‌లను క్లిక్ చేయ్యొద్దని తెలిపింది. దీంతోపాటు మీ వ్యక్తిగత వివరాలు లేదా ఆర్థిక సమాచారాన్ని పంచుకోవద్దని కోరింది. మీ వివరాలను పంచుకుంటే సైబర్ మోసగాళ్లు దోచుకునే ఛాన్స్ ఉందని, ఈ క్రమంలో జాగ్రత్తగా ఉండాలని మరోసారి అధికారులు తెలిపారు.ఢిల్లీ సైబర్ క్రైమ్ డిపార్ట్‌మెంట్ ప్రకారం ఏదైనా ప్రభుత్వ వెబ్‌సైట్ నిజమైనదా, కాదా? అని తెలుసుకోవడానికి కొన్ని ముఖ్యమైన విషయాలను గుర్తుంచుకోవాలి. ఏదైనా వెబ్‌సైట్ ప్రభుత్వ ఉద్యోగాలు, పథకాలు లేదా సబ్సిడీలను అందిస్తున్నట్లు చెబితే, ముందుగా దాని ప్రామాణికతను లేదా ఆధారాలను పూర్తిగా తనిఖీ చేయాలని అధికారులు చెబుతున్నారు.

# వలసదారులకు రియాలిటీ షోతో అమెరికా పౌరసత్వం



**అమెరికా:** అమెరికాలో వలసదారులకు పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను సరికొత్త మార్గంలో చేపట్టాలనే ఆలోచన ఒకటి ప్రస్తుతం తెరపైకి వచ్చింది. అదేంటంటే, ఒక రియాలిటీ షో ద్వారా వలసదారులు అమెరికా పౌరసత్వం కోసం పోటీపడటం. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో వలస విధానాలు కఠినతరం అయిన నేపథ్యంలో ఇలాంటి వినూత్న ఆలోచన రావడం గమనార్హం. ఈ ప్రతిపాదన ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, దీనిపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని వర్గాలు తెలిపాయి. అయితే, "ప్రస్తుతం ఉన్న విధివిధానాలను దాటి వినూత్నంగా ఆలోచిస్తున్నాం" అని పేర్కొనడం ఈ వార్తలకు బలం చేకూర్చింది.

– ఏమిటి ఈ ప్రతిపాదన?వస్తున్న వార్తల ప్రకారం , "ది అమెరికన్" అనే పేరుతో ప్రసారం కావొచ్చని భావిస్తున్న ఈ రియాలిటీ షోలో, వలసదారులు అమెరికా పట్ల తమ దేశభక్తిని, అమెరికన్ విలువలను చాటుకునేలా వివిధ పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది. ఇందులో గోల్డ్ రష్, కార్ అసెంబ్లీ వంటి అమెరికా సంస్కృతి, చరిత్రతో ముడిపడి ఉన్న టాస్క్‌లు ఉండే అవకాశం ఉంది. ఎల్లిస్ ఐలాండ్‌లో ఈ షో ప్రారంభమై, ప్రతి ఎపిసోడ్‌లో ఒకరిని ఎలిమినేట్ చేసే పద్ధతి ఉండొచ్చని సమాచారం. ఈ పోటీలో విజయం సాధించిన వారికి అమెరికా పౌరసత్వం ప్రధాన బహుమతిగా లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే, ఈ షో "వలసదారుల కోసం నిర్వహించే హంగర్ గేమ్ కాదు" అని అధికారులు స్పష్టం చేశారు. ఇది పౌరసత్వ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఒక అవకాశం మాత్రమేనని, పోటీలో పాల్గొనడం వల్ల ఎవరి వలస స్థితికి ఎటువంటి హాని జరగదని పేర్కొన్నారు.ఈ రియాలిటీ షో వార్తలు ఇలా వస్తుండగానే, ట్రంప్ ప్రభుత్వం కొన్ని వర్గాల వలసదారులకు మంజూరు చేసిన తాత్కాలిక రక్షణ హోదా రద్దు చేయాలని నిర్ణయించడం గమనార్హం. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు లేదా ఇతర అసాధారణ పరిస్థితుల కారణంగా స్వదేశానికి సురక్షితంగా తిరిగి వెళ్లలేని వారికి టీపీఎస్ మంజూరు చేస్తారు. ఈ నిర్ణయం వేలాది మంది వలసదారులను ప్రభావితం చేయనుంది. ఇలాంటి సమయంలో పౌరసత్వం కోసం రియాలిటీ షో ప్రతిపాదన రావడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ప్రతిపాదన అత్యంత ప్రజాదరణ పొందిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'స్క్విడ్ గేమ్'ను గుర్తుకుతెస్తోంది. ఆ సిరీస్‌లో ఆర్థిక సమస్యలతో సతమతమయ్యే వ్యక్తులు భారీ ప్రైజ్‌మనీ కోసం ప్రాణాంతక ఆటలలో పోటీపడతారు. అయితే, ప్రతిపాదిత అమెరికా రియాలిటీ షోలో పౌరసత్వం కోసం పోటీ ఉంటుంది తప్ప, ప్రాణాలకు ఎటువంటి ముప్పు ఉండదని అధికారులు పేర్కొన్నారు. అయినప్పటికీ, పౌరసత్వం వంటి కీలకమైన అంశాన్ని రియాలిటీ షో ఫార్మాట్‌లో నిర్వహించడం నైతికమా కాదా అనే దానిపై చర్చ జరుగుతోంది.ప్రస్తుతానికి ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉంది. ఇది కార్యరూపం దాలుస్తుందా లేదా అనేది కాలమే నిర్ణయించాలి. అయితే, వలస విధానాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అమెరికా పౌరసత్వం కోసం రియాలిటీ షో అనే ఆలోచన మాత్రం తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# బంగ్లాదేశ్‌లో విచిత్ర పరిస్థితి చికెన్ కంటే గుడ్డు రేటే ఎక్కువ



**బంగ్లాదేశ్:** సాధారణంగా కోడి మాంసం ధర గుడ్డు ధర కంటే ఎక్కువే ఉంటుంది. కానీ బంగ్లాదేశ్‌లో పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. అక్కడ గుడ్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కోడి మాంసం సామాన్యుడికి అందుబాటు ధరలో లభిస్తోంది. ఢాకాలోని ప్రధాన కూరగాయల మార్కెట్లైన రాంపురా, మాలిబాగ్, ఖిల్గావ్ తల్తలా, షేజున్‌బాగిచాలలో శుక్రవారం ఉదయం పరిస్థితి భిన్నంగా కనిపించింది.కేవలం ఒక వారంలో గుడ్ల ధర డజనుకు 10 టాకాలు పెరిగింది. అదే సమయంలో బ్రాయిలర్ చికెన్ ధర కిలోకు 10 నుంచి 20 టాకాలు తగ్గింది. కూరగాయల ధరలు మాత్రం ఇంకా ఎక్కువగానే ఉన్నాయి. కొన్ని కూరగాయలు మాత్రమే కొద్దిగా ఊరటనిచ్చాయి.సామాన్యుడికి భారమైన గుడ్డుఒకప్పుడు పేదవాడి ప్రోటీన్‌గా పిలిచే గుడ్డు ఇప్పుడు సాధారణ కొనుగోలుదారులకు అందుబాటులో లేకుండా పోతోంది. ప్రస్తుతం పెద్ద మార్కెట్లలో డజను గుడ్లు 140 టాకాలకు, చిన్న వీధుల్లోని దుకాణాల్లో 145 టాకాలకు అమ్ముడవుతున్నాయి. వారం క్రితం ఈ ధర 130-135 టాకాలుగా ఉండేది. మాలిబాగ్ మార్కెట్‌లోని గుడ్ల హోల్‌సేల్ వ్యాపారి అబుల్ హుస్సేన్ మాట్లాడుతూ.. రైతులు చాలా నెలలుగా నష్టాలను చవిచూశారని తెలిపారు. ఈసారి ధర కొద్దిగా పెరగడం వారికి అవసరమని ఆయన అన్నారు. చాలా ఫారమ్‌లు మూతపడ్డాయి. వర్షాకాలంలో సాధారణంగా గుడ్ల ధరలు పెరుగుతాయి. కానీ ఈసారి ధరలు చాలా కాలం పాటు తక్కువగానే ఉన్నాయి.'చౌక ప్రోటీన్'గా మారిన చికెన్‌గుడ్డు ధర పెరిగినప్పటికీ చికెన్ ధర తగ్గింది. బ్రాయిలర్ చికెన్ ఇప్పుడు కిలో 160 నుంచి 180 టాకాలకు అమ్ముడవుతోంది. ఇది గత వారంతో పోలిస్తే 10-20 టాకాలు తక్కువ. అంటే ఇప్పుడు భోజనంలో కోడి గుడ్డు కంటే చాలా మంది చికెన్ తినొచ్చు. కూరగాయల మార్కెట్ పరిస్థితి మాత్రం ఇంకా కష్టంగానే ఉంది. కొన్ని వేసవిలో పండే కూరగాయలు కిలో 40-60 టాకాలకు అమ్ముడవుతున్నాయి. పొట్లకాయ,బీరకాయ, దోసకాయ, వంకాయ, బీన్స్ కిలో 50-60 టాకాలకు అందుబాటులో ఉన్నాయి. వేసవి కూరగాయల సరఫరా పెరగడం వల్ల ధరలు కొద్దిగా తగ్గాయని ప్రజలు అంటున్నారు. కానీ వర్షం పడితే మళ్లీ ధరలు పెరుగుతాయి.

# మంత్రి పొంగులేటికి ఇచ్చిపడేసిన జీవన్ రెడ్డి



**హైదరాబాద్ :** గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ అంటేనే సీనియర్లు, జూనియర్ల మధ్య నిత్యం ఆధిపత్య పోరు, అంతర్గత విభేదాలకు కేంద్ర బిందువు. ఈ తరహా పరిణామాలు కొన్నిసార్లు పార్టీకి పెద్దగా నష్టం చేయకపోయినా, కీలక నేతలకు మాత్రం ఊహించని ఇబ్బందు లను సృష్టిస్తుంటాయి. తాజాగా తెలంగాణ కాంగ్రెస్‌లో అలాంటి ఘటనే ఒకటి చోటు చేసుకుంది. జగిత్యాల వేదికగా జరిగిన ఒక సంఘటన కాంగ్రెస్ పార్టీలోని అసమ్మతి స్వరాలను మరోసారి హైలైట్ చేసింది.శుక్రవారం జగిత్యాలకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులతో మాట్లాడేందుకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన అసంతృప్తిని బాహాటంగా ప్రదర్శించారు. కొంతకాలంగా పార్టీలో తనకు తగిన ప్రాధాన్యత లభించడం లేదన్న భావనతో జీవన్ రెడ్డి ఉన్నారని అందరికీ తెలిసిందే. ఆయన తన అసంతృప్తిని ఎప్పటికప్పుడు పరోక్షంగానో, ప్రత్యక్షంగానో వెలిబుచ్చుతూనే ఉన్నారు. తాజాగా పొంగులేటి పర్యటన సందర్భంగా ఇది పరాకాష్టకు చేరింది.జగిత్యాలకు చేరుకున్న పొంగులేటి, సీనియర్ నాయకుడైన జీవన్ రెడ్డిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకునేందుకు ముందుకు వెళ్లారు. అయితే, పొంగులేటి కౌగిలించుకునే ప్రయత్నం చేయగా, జీవన్ రెడ్డి వెనక్కి తగ్గి నమస్కారం పెట్టారు. ఈ ఊహించని పరిణామంతో పొంగులేటి ఒక్కసారిగా షాక్ అయ్యారు. పక్కనే ఉన్న యువ నాయకుల వైపు చూస్తూ, 'ఇదేం పద్ధతి బాసూ' అన్నట్టుగా సైగలు చేశారు.ఈ క్రమంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ, "మాకు ఒక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేస్తే చాలు" అని అన్నారు. దీనికి స్పందనగా పొంగులేటి నమస్కారం పెట్టి మౌనంగా ఉండిపోయారు. అక్కడితో ఆగకుండా జీవన్ రెడ్డి.. పొంగులేటిని మరింత ఉడికిస్తూ "అంతే కదా బాబూ" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యకు పొంగులేటి నవ్వలేక నవ్వుతూ మరోమారు నమస్కారం పెట్టి అక్కడ నుంచి వెళ్లిపోయారు. పొంగులేటి వెళ్లిపోయిన తర్వాత, జీవన్ రెడ్డి అక్కడ ఉన్నవారితో మాట్లాడుతూ, "ఇక మీరు చూసుకోండి.. మా పని అయిపోయింది. ఇక రాజ్యం ఏలండి" అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ మొత్తం ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జీవన్ రెడ్డి ప్రదర్శించిన ఈ నిరసన వైఖరి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఏ స్థాయిలో ఉన్నాయో మరోసారి స్పష్టం చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సీనియారిటీకి, కొత్త నాయకత్వానికి మధ్య సమన్వయం లోపించడం పార్టీకి దీర్ఘకాలంలో నష్టం కలిగించవచ్చని అభిప్రా యపడుతున్నారు. ఈ సంఘటన కాంగ్రెస్ నాయకత్వానికి ఒక హెచ్చరిక అని, ఇలాంటి అంతర్గత విభేదాలను పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకతను ఇది తెలియజేస్తుందని అంటున్నారు.

# పాలస్తీనియన్ల కోసం అమెరికా భారీ ప్రణాళిక..



**అమెరికా:** అమెరికా 10 లక్షల మంది పాలస్తీనియన్లను లిబియాకు తరలించే ప్రణాళికపై పనిచేస్తోంది. గాజా స్ట్రిప్ నుంచి 10 లక్షల మంది పాలస్తీనియన్లను శాశ్వతంగా లిబియాకు తరలించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తోంది. ఈ విషయం మీద ఒక మాజీ అమెరికా అధికారి మాట్లాడుతూ, పాలస్తీనియన్లను లిబియాకు తరలించడంపై తీవ్రంగా ఆలోచిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై అమెరికా, లిబియా ప్రభుత్వాల మధ్య ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి.ఎన్‌బిసి నివేదిక ప్రకారం.. పాలస్తీనియన్లను పునరావాసం కల్పించి నందుకు బదులుగా అమెరికా ప్రభుత్వం లిబియాకు బిలియన్ డాలర్ల నిధులను విడుదల చేస్తుంది. ఈ నిధులను పదేళ్ల క్రితం స్తంభింపజేశారు. అయితే ఇంకా ఎటువంటి తుది ఒప్పందం కుదరలేదని, ఈ నిర్ణయం గురించి ఇజ్రాయెల్‌కు సమాచారం అందించామని నివేదిక పేర్కొంది. అయితే, ఈ నివేదికలు అవాస్తవమని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఎన్‌బిసి న్యూస్‌కు తెలిపారు.ప్రణాళికను ఖండించిన అమెరికాఅలాంటి ప్రణాళికపై ఎటువంటి చర్చలు జరగలేదని, దీనికి ఎలాంటి అర్థం లేదని అమెరికా ప్రభుత్వం స్పష్టం చేసింది. 2011లో నాటో మద్దతుతో జరిగిన తిరుగుబాటులో కల్నల్ గడ్డాఫీ అధికారం నుంచి తొలగించబడి, హత్యకు గురైన తర్వాత లిబియా అల్లకల్లోలంలో మునిగిపోయింది. దేశం తూర్పు, పశ్చిమ ప్రాంతాలుగా చీలిపోయి, ప్రత్యర్థులకు దుష్ట మిలీషియాల మద్దతు లభించింది.మరోవైపు ఇజ్రాయెల్ యెమెన్‌లోని రెండు ఓడరేవులపై కూడా దాడి చేసింది. హౌతీ ఉగ్రవాద సంస్థ ఆయుధాలను తరలించడానికి వాటిని ఉపయోగిస్తోందని ఇజ్రాయెల్ ఆరోపించింది. స్థానిక ఆరోగ్య అధికారులు మాట్లాడుతూ.. ఈ దాడుల్లో కనీసం ఒక వ్యక్తి మరణించాడని మరో తొమ్మిది మంది గాయపడ్డారని తెలిపారు.130 మంది మృతిగాజా స్ట్రిప్‌లో అనేక రోజుల పాటు జరిగిన దాడుల తర్వాత ఈ పరి గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఆ దాడుల్లో 130 మందికి పైగా మరణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ప్రాంతంలో పర్యటన ముగించుకున్న తర్వాత ఇది జరిగింది. ట్రంప్ పర్యటనలో మూడు గల్ఫ్ దేశాల్లో ఆగారు. కానీ ఇజ్రాయెల్‌కు వెళ్లలేదు.

# మోడీ వ్యతిరేకులకు నచ్చని ర్యాంక్ పత్రికా స్వేచ్ఛలో ఏడాదిలో పైకి



**హైదరాబాద్ :** అవును.. ఇప్పుడు ప్రతిదీ రాజకీయమే. రాజకీయ వైరం ఉన్నప్పటికి మంచిని మంచిగా.. చెడును చెడుగా చూపించేవాళ్లు. ఈ విషయంలో పత్రికలు కాస్త మెరుగైన వ్యవహారశైలిని ప్రదర్శించేవి. కానీ.. కొన్నేళ్లుగా ఆ పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. దేశ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా ఉండే మీడియా.. తామరాకు మీద నీటి బొట్టులా వ్యవహరించేది. ఇలా అందరూ కాకున్నా.. మెజార్టీ ఇలాంటి తీరును ప్రదర్శించేది. కొన్నేళ్లుగా పాత్రికేయం కూడా రాజకీయంగా ఒక భాగంగా మారిపోవటం.. వారి రాజకీయ ప్రయోజనాలు తమ ప్రయోజనాలుగా భావించే కొత్త కల్చర్ వచ్చింది. దీంతో.. పరిస్థితులు మారాయి.మంచి జరిగినా.. అందులో ఏదో ఒక నెగిటివ్ అంశాన్ని ఎత్తి చూపే ధోరణి ఎక్కువైంది. ఇదంతా ఎందుకంటే ప్రపంచ పత్రికా స్వేచ్ఛకు సంబంధించి భారత దేశం గత ఏడాది కంటే తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది. ఇలాంటి అంశాల విషయంలో మోడీ రాజకీయ విధానానికి వ్యతిరేకంగా వ్యవహరించే మీడియా సంస్థలకు అస్సలు నచ్చనిదిగా మారుతుంది. మొత్తం 180 దేశాలకు సంబంధించి చేపట్టిన సర్వేలో భారత్ 151వ స్థానంలో నిలిచింది. రిపోర్టర్స్ విదౌట్ బోర్డర్స్ సంస్థ ఈ నివేదికను సిద్ధం చేసింది. గత ఏడాది భారత్ కు 159వ స్థానం దక్కితే.. ఈ ఏడాది ఎనిమిది స్థానాల్ని మెరుగుపర్చుకుంది.ప్రపంచ వ్యాప్తంగా 5 వేల మందికి పైగా వ్యక్తుల నుంచి సేకరించిన సమాచారంతో ఈ ర్యాంకుల్ని ఖరారు చేశారు. సర్వేలో పాల్గొన్న వారిలో విధాన నిర్ణేతలు.. పాత్రికేయులు.. విభిన్న సైద్ధాంతిక భావజాలంతో పాటు.. వివిధ వర్గాలకు చెందిన వారు ఉన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో ఫిన్లాండ్.. ఎస్తోనియా.. నెదర్లాండ్స్.. తొలి మూడు స్థానాల్లో నిలవగా.. అమెరికా గత ఏడాది కంటే రెండు స్థానాలు కిందకు వెళ్లి 57వ ర్యాంకులో నిలిచింది. కెనడా 10వ ర్యాంకులో నిలిస్తే.. ఆస్ట్రేలియా 29 ర్యాంకులో నిలిచింది.

భారత్ లో సుమారు 900 ప్రైవేటు టీవీ చానళ్లు ఉండగా.. వాటిలో సగం న్యూస్ చానళ్లుగా పేర్కొంది. 20కు పైగా భాషల్లో 1.40 లక్షల ప్రచురణలు వెలువడుతన్నాయని.. వీటిల్లో 20 వేల దినపత్రికలకు నిత్యం 39 కోట్లకు పైగా సర్క్యులేషన్ ఉన్నట్లు తెలిపింది. లాభాల్ని ఆశించని ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చివరి రోజు రాజీవ్ యువ వికాసం దరఖాస్తు పత్రాల పరిశీలన



**కల్వకుర్తి: మే 17,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం అమలు చేసిన రాజీవ్ యువ వికాసం పథకం అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది.
ఇందులో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నాలుగు రోజుల నుండి రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్లను ఆయా శాఖల బ్యాంకు అధికారులు పరిశీలించారుశనివారం ఉదయం నుంచి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్,ఎస్బీఐ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ అధికారులు దరఖాస్తు చేసుకున్న పత్రాల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. నిన్న,నేడు ఎస్బీఐ బ్యాంకు కు చెందిన 1124 మంది రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోగా,చివరి రోజు 500 మంది మాత్రమే ఉన్నారని కమిషనర్ వెల్లడించారు. బీసీ,ఓబీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన అభ్యర్థుల దరఖాస్తు పత్రాలను పరిశీలించామని,ఈ రోజుతో చివరి తేదీ కావడంతో రాజీవ్ యువ వికాసం పత్రాల పరిశీలన పూర్తి అవుతుందని చెప్పారు కార్యక్రమంలో ఎస్బీఐ అధికారులు,మున్సిపల్ మేనేజర్ రాజకుమారి,వార్డు ఆఫీసర్ శిరీష, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఉమ్మడి జిల్లా కమిటీ తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**33జిల్లాల ఉమ్మడి జిల్లా నిరుద్యోగ కళాకారుల కమిటీలు సమ్మేళనం లో**
**సాంస్కృతిక సారధిలో కళాకారులకు ఉద్యోగాలు కల్పించలని..రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో**




**భువనగిరి:మే 17 :**శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి పంక్షన్లో గుండ్లపల్లి ,యాదగిరిగుట్ట ,యాదాద్రి భువనగిరి జిల్లా లో ..రాష్ట్ర కమిటీ ఆశీస్సులతో భువనగిరి ఉమ్మడి జిల్లా కమిటీ వారు నిర్వహించిన తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం లో నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథి లో కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే బీర్లా ఐలన్న సి.ఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి 33 జిల్లాల నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆత్మీయ సభకు బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,బి.సి కులాల జె ఏ సి గౌరవ అధ్యక్షులు చిన్న శ్రీశైలం యాదవ్, , ఏపోరి సోమన్న, , దరువు అంజన్న, ,అనువోజు వెంకన్న ,నగరికంటే కిరణ్ అన్న , కుమురం భీం జిల్లా లోని నృత్య కళాకారుడు డొంగ్రి సంతోష్ కుమార్, 33 జిల్లాల ఉమ్మడి జిల్లా నిరుద్యోగ కళాకారుల కమిటీ లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఉమ్మడి జిల్లా కళాకారుల కమిటీ కళాకారులు కళాకారుల ఉద్యమమునుప్రారంభించడం జరిగింది.కళాకారులకు ఉద్యోగాలు కావాలని,ఒక ప్రకటనలో కమిటీ వారు తెలిపారు.

# పోచమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి విరాళం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి: మే 17,** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి దేవాలయానికి శనివారం వారి నివాసంలో గ్రామస్తులకు తనవంతుగా 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందించారుఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి దైవ భక్తి ఉండాలని,ప్రతి గ్రామంలో దేవాలయాలు ఉంటే, గ్రామాలలోని ప్రజలు సంతోషంగా, పాడిపంటలతో జీవనం సాగిస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం,కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్,మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా,మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య,బీ ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నీ శ్రీధర్,మాణిక్యం,వివిధ గ్రామ మాజీ సర్పంచులు,మాజీ కౌన్సిలర్స్,వార్డ్ మెంబర్లు,బీ ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నర్సంపేట నూతన ఏసీపీ రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ సభ్యులు



**నర్సంపేట: 17 మే**
వరంగల్ జిల్లా,నర్సంపేట నూతన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రవీందర్ రెడ్డిని శనివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) కమిటీ సభ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ:నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా యువత విచ్చలవిడిగా దొరుకుతున్న గంజాయి మత్తుకు బానిసలు అవుతూ ఎక్కడపడితే అక్కడ ఘర్షణలకు పాల్పడుతున్నారని, వెంటనే అలాంటి యువతపై పోలీసు అధికారులు కఠినంగా చర్యలు తీసుకొని యువతను సన్మార్గంలో నడపాలన తెలియజేశారు. గ్రామాలలో గుట్కా, తంబాకు లాంటివి ఇష్టానుసారంగా విక్రయించడం జరుగుతుందని, భూ దందా దారులను, రౌడీ షీటర్ల పట్ల కూడా దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ భూక్య భద్రునాయక్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా సెక్రటరీలు మద్దెల శ్యామ్ కుమార్, గాదగోని బిక్షపతి, కొమ్ముక బాబు, జిల్లా యూత్ చైర్మన్ గోపగాని నాగరాజు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజలక్ష్మి, నర్సంపేట మండల సెక్రెటరీ మారపాక రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు గుండు బాబ్జీ, కర్రి శివాజీ లతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తప్పవు ఎస్సై పసుపులేటి మధు



**గుర్రంపోడు : మే 17,**
:ఈనెల 10 తేదీన పోలీస్ స్టేషన్ ఆవరణలో పురుగుల మందు తాగుతానని పోలీస్ వారిని బెదిరించి, వారి విధులకు ఆటంకం కలిగించిన కొప్పులకు చెందిన ఐతరాజు రమేష్ తండ్రి వెంకటయ్య పై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు తరలించడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి వారు విధులకు ఆటంకం కలిగించి బెదిరింపులకు గురిచేసిన వారిపై కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ పసుపులేటి మధు విలేకరుల సమావేశంలో తెలిపారు.

# వర్షాకాలంలో కోతకు గురై దెబ్బతిన్న చెరువు ఆయకట్టలకు మరమ్మత్తు పనులు ఏవి

**-అధికారులు వర్షాకాలం అప్రమత్తం...ఎండాకాలం కార్యాలయంలో కుర్చీలకు పరిమితం**
**-ఉపాధి హామీ పనుల ద్వారా వరద బీభత్సానికి దెబ్బతిన్న చెరువుల ఆయకట్టలపై మరమ్మత్తు పనులు చేయాలి**
**-ఈ విషయంపై వెంటనే స్థానిక ఎమ్మార్వో స్పందించి మండలంలో దెబ్బతిన్న చెరువు ఆయకట్టలకు మరమ్మత్తు పనులు ప్రారంభించాలని స్థానిక అధికారులకు ఆదేశించాలి**




**చెన్నారావుపేట: 17 మే** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో గత వర్షాకాలం వరద బీభత్సానికి చెరువు ఆయకట్టలు తీవ్రంగా దెబ్బతిని పంట నష్టానికి కారణమైంది.మండల అధికారులు వరద బీభత్సానికి నష్టపోయిన తర్వాత అప్రమత్తమై రైతులను పరామర్శిస్తున్నారు తప్ప ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్తలో మరమ్మత్తు పనులు కొనసాగించకుండా కార్యాలయంలో కుర్చీలకే పరిమితమవుతున్నారని రైతులు అధికారులపై మండిపడుతున్నారు. మండలంలోని కల్ నాయక్ తండ సమీపంలోని చింతలకుంట చెరువు ఆయకట్టు తీవ్రంగా దెబ్బతిని గత సంవత్సరం వృధాగా నీరు పోవడమే కాకుండా పంట నష్టమైంది అలాగే ఎండాకాలం పంటలకు నీరు అందక ఎండిపోయింది.ఎండాకాలంలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా వరద బీభత్సానికి దెబ్బతిన్న చెరువు ఆయకట్టులను మరమ్మత్తు చేయడం ద్వారా వర్షాకాలంలో ఇలాంటి నష్టాలు మళ్లీ రాకుండా ఉంటాయి.వెంటనే సంబంధిత అధికారులు స్పందించి స్థానిక అధికారులకు దెబ్బతిన్న ఆయకట్టలను మరమ్మత్తు పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారి చేయాలని, మండలంలోని ప్రతి చెరువు ఆయకట్టు పరిస్థితిని నివేదిక రూపంలో తీసుకొని దెబ్బతిన్న ప్రతి చెరువు ఆయకట్టలకు మరమ్మత్తు పనులు చేయాలని రైతులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమ అభివృద్ధికి కృషి రాజ్ కుమార్ రెడ్డి

**ఆశ్రమాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్న రాజ్ కుమార్ రెడ్డి**
**దశలవారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు**
**హర్షం వ్యక్తం చేసిన నిర్వాహకులు, గ్రామస్థులు**



**దామరగిద్ద:17 మే** నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమంలో అసంపూర్తిగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్ పల్లి గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమాన్ని శుక్రవారం సాయంత్రం ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి సందర్శించి ఆశ్రమంలో జరిగిన పూజా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిర్మలానంద రాంరెడ్డి రాజయోగి ఆశ్రమంలో గ్రామానికి చెందిన ప్రజలు శుభకార్యాలు జరుపుకునేందుకు గాను కల్యాణ మండపానికి షెడ్డు నిర్మాణం, వంటశాల కోసం షెడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఆశ్రమ నిర్వాహకులు తన దృష్టికి తీసుకొచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని హామీనిచ్చారు. ఆశ్రమంలో మిగిలిపోయిన మిగతా పనులను దశలవారీగా చర్యలు చేపడతానని అన్నారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి చర్యలుఅదే విధంగా గ్రామంలో పురాణాలు, నాటకాలను బోధించే కళాకారులకు అవసరమైన పనిముట్లను కూడా త్వరలోనే అందజేస్తామని రాజ్ కుమార్ రెడ్డి భరోసా కల్పించారు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలను గ్రామస్థులు రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డితో పాటు ఫౌండేషన్ సభ్యులను ఆశ్రమ నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, అశోక్, వై.సంతోష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, గోపాల్ రెడ్డి, కృష్ణయాదవ్, జేవీ.రావు, వంశీరెడ్డి, నిర్వాహకులు, అధిక సంఖ్యలో గ్రామస్థులు, కళాకారుల బృందం సభ్యులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.

# తమ సొంత ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని మాట తప్పిన ముఖ్యమంత్రి

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**కల్వకుర్తి:మే17,** కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి విలేకర్ల సమావేశంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అన్నారు.
ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు వచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారు.
జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలి అన్నారు.
కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతాన్ని కూడా ఒక మెడికల్ కాలేజ్, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ని కూడా మంజూరు చేయాలి ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేసుకున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరును పెట్టాలన్న అన్నారు.జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ గుప్తా మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షాహిద్ కల్వకుర్తి సర్పంచ్ల సంఘం అధ్యక్షులు జంగయ్య బన్నీ శ్రీధర్ మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు..

# స్థానిక ఎన్నికలపై పలు మండలాల కాంగ్రెస్ ప్రతినిధులతో ఎన్నికల సన్నాహ సమావేశం ఏర్పాటు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**



**నెక్కొండ: 17 మే** వరంగల్ జిల్లా, నెక్కొండ పట్టణంలోని మహేశ్వరి గార్డెన్లో ఖానాపురం, చెన్నారావుపేట, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, పీసీసీ పరిశీలకులు, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను అలాగే వారి శ్రమను పార్టీ గుర్తిస్తుందని, పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లు కేటాయింపు అని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పష్టం చేశారు.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ: ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా, ఏకతాటిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ ఛైర్మెన్ రావుల హరీష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు దేవేందర్ రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, గోపాల్ నాయక్, హరిబాబు, పీఏసీఎస్ చైర్మెన్లు దామోదర్ రెడ్డి, రమణా రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు హరిబాబు, పార్టీ నాయకులు, గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐ లవ్ సాలూరు అంటున్న సాలూరు ప్రజానీకం







**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మే 17,** ఎట్టకేలకు ఎన్నో అవాంతరాలు ఇంకెన్నో ఆటంకాలు ఎదుర్కొని చివరకు ఏర్పాటు అయినా" ఐ లవ్ సాలూరు" ను చూసి సాలూరు వాసులు దూర ప్రాంతాల నుండి ఉద్యోగరీత్యా వ్యాపార రిత్యా వేరే ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న సాలూరు ప్రజలు,కూతుర్లు,అల్లుళ్ళు సాలూరు తో అనుబంధం ఉన్న ఎన్నో లక్షల మంది 15 ఏళ్లకు జరుగుతున్న పండుగను కనులారా విక్షించేందుకు తరలి వస్తున్నారు. ఎన్నో బాలారిష్టాలు ఎదుర్కొన్న కథ పాతది... ఏది ఏమైనా ఎవరి చేతుల మీదుగా ఏది జరగాలో ఎవరు ఏ విషయానికి ఎంత ఖర్చు పెట్టాలో అనేది భగవత్ సంకల్పం బంధానికి సంబంధించినది. లాభనష్టాల సంగతి, మున్సిపాలిటీ ముందుచూపు కొరవడటం అనేవి పాత విషయాలు చివరకు ఐ లవ్ సాలూరు లో పెడస్టాలు ఏర్పాటు అయ్యింది. సాలూరులో పుట్టిన ప్రతి ఒక్కరూ ఐ లవ్ సాలూరు అని అంటారనడంలో అతిశయోక్తి లేదు.మాకు ఐ లవ్ సాలూరు ఏర్పాటు అయితే చాలు చూడటానికి అందంగా ఉంటుంది. మిగిలిన విషయాలు ప్రస్తావన కు అనర్థం అనేది ప్రజల మాట. ఋణాను భంద రూపేణా పశు పత్నీ సూతాలయ అనే మాట గుర్తుకువస్తుంది. వస్తువుతోనైనా మనిషితోనైనా బంధం ఏర్పడాలంటే గత జన్మలో ఋణము ఉంటేనే ఒక మనిషి కలవాలన్నా,మాట్లాడాలన్నా, స్నేహం కుదరాలన్న ఉంటేనే అది సంభవం. ఋణం లేనిదే తృణం కూడా దక్కదు అంటారు.ఏదైనా సరే కాల ప్రభావం

# పెద్దమ్మతల్లికి ఈటెల పూజలు



**ఘట్కేసర్:** యానంపేట్లో పెద్దమ్మ తల్లి అమ్మవారి మూడో వార్షికోత్సవ వేడుకలలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కుక్కల దాడిలో జింక మృతి



**పరిగి:** కుక్కల దాడిలో ఓ జింక తీవ్రంగా గాయ పడి మృతి చెందిన ఘటన పుడూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. పుడూరు మండల పరిధిలోని దామగుండం దేవాలయ సమీపంలో అడవిలో వందల సంఖ్యలో జింకలు ఉన్నాయి. వేసవికాలం కావడంతో జింకలు అడవిలో దామగుండం దేవాలయంలోని కోనేరు వద్ద త్రాగు నీరు కోసం సహజంగా వస్తుంటాయి. తరచుగా అడవిలోని జింకలను కుక్కలు వేటాడి చంపుతున్నాయి. గతంలో కుక్కల దాడిలో అనేక జింకలు మృతి చెందాయని తెలిపారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు దామగుండం అడవిలోని జింకలకు రక్షణ కల్పించాలని పలువురు కోరారు.

# కాంటావేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి



**ఇనుగుర్తి:** ధాన్యం వేగంగా కాటా పెట్టి వెంటనే తరలించాలని ఆర్ ఐ బషీర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. తహసిల్దార్ కుసుమ రవిందర్ ఆదేశాల మేరకు ఆర్ఐ బషీర్,రెవిన్యూ సిబ్బంది తో కలిసి శనివారం మండల కేంద్రం ఇనుగుర్తి లోని రెండు కొనుగోలు కేంద్రాలతో పాటు చిన్ననాగారం,చిన్న ముప్పారం సెంటర్లను విసిట్ చేశారు. లారీలు, ట్రాక్టర్లలో తరలిస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూనే పలు సూచనలు చేశారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రమేష్,పసునూరి ఐలేష్,శ్రీను పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన వెన్న ఈశ్వరప్ప



**,పరిగి:** మున్సిపాలిటీ పరిధిలోని న్యామత్ నగర్ తాండ భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు రాంచందర్ ప్రమా దవశాత్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఆ విషయాన్ని తెలుసుకున్న బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులు రాంచందర్ ను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం పొందాలని తెలిపారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్ జిల్లా కార్యదర్శి పెంటయ్య గుప్త, అసెంబ్లీ ఓబిసి మోర్చా కన్వీనర్ విజయ్ కుమార్, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్లకార్డులతో నిరసన



**హైదరాబాదు:** హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో శనివారం మధ్యాహ్నం తెలంగాణ ఫార్మా డి డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. గత 12 సంవత్సరాలుగా ఫార్మా డీ పట్ట బద్రులకు ఉద్యోగ నియామ కాలను అందజేయన్నందుకు నిరసనగా ప్లకార్డులతో నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్ల సందర్శన



**,నెల్లికుదురు:** మండలంలోని ఆలేరు మునీగలడు,నెల్లికుదురు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం మండల కమిటీ నాయకులు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఇసం పెల్లి సైదులు మాట్లాడుతూ.. కొనుగోలు, తరలింపులలో జాప్యంతో ధాన్యం నిలువలు పేరుకు పోయాయని వెంటనే వాహనాలు సమకూర్చుకొని మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం తూర్పార పట్టడానికి మరో రెండు మిషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా సౌకర్యాలు కల్పించాలని, తడిసిన ధాన్యాన్ని సైతం కొనాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల బాబు గౌడ్ పాయిలి వెంకన్న,ఎల్లయ్య, రాములు,కే ఐలయ్య,సాయిలు,మల్లికాంబ, జయమ్మ,ఆకుల వెంకన్న,చంద్రమ్మ,రజిత,సోములు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ



**రామన్నపేట:** యాదాద్రి భువన గిరి జిల్లా, రామన్న పేట మండలం, లక్ష్మాపురం గ్రామాని కి చెందిన మంగళ పల్లి వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యం తో మరణించగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి దశదిన కర్మకు హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఎన్నికలప్పుడే రాజకీయాలు తెలంగాణ అభివృద్ధి కోసమే

## తెలంగాణ క్షేమం కోసం ముందుకెళ్తాం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాదు :** ఎస్పీఆర్ హిల్స్ లోని జిఎల్ఎస్ఆర్ రిజర్వాయర్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ లు మాట్లాడుతూ బోరబండ, రహమత్ నగర్, ఇతర కాలనీల ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జిఎల్ఎస్ఆర్ రిజర్వాయర్ పూర్తి చేయాలని చాలాసార్లు ఆందోళన చేశాం. ఇన్నేళ్ల తర్వాత ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేసుకొని అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ ప్రాంతంలోని ప్రజలు ఎన్నో ఏళ్లుగా సరైన సమయానికి తాగునీరు రాక తీవ్ర ఇబ్బందులు పడే వారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో వీరి కష్టాలు తీరినట్టే. హైదరాబాద్ నగరం రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో నగర ప్రజలకు తాగు నీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించేందుకు సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాల్సిన



అవసరం ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరి నది నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు.ఎన్టీఆర్ గారు కూడా నగర తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను రప్పించారు. గత పదేళ్లుగా నగరం ఎంతో విస్తరించింది.. కానీ గత ఒక చుక్క నీరు కూడా నగరానికి అదనంగా అందలేదు.హైదరాబాద్,తెలంగాణ అభి వృద్ధికి అన్ని రకాలుగా కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తోంది. రెండో దశ మెట్రో ప్రాజెక్టు డీపీఆర్ లు పూర్తి స్థాయిలో పంపిస్తే కేంద్ర ప్రభుత్వం సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంది. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తాం. ఆ తర్వాత తెలంగాణ అభివృద్ధి కోసం ప్రజల క్షేమం కోసం ముందుకు వెళ్తున్నాం. ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నగర మేయర్ విజయలక్ష్మి బాబా ఫసియుద్దీన్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల సౌకర్యాలను పరిశీలించిన భారత రాయబారి

**బషీర్ బాగ్ :** సౌదీ అరేబియాలోని భారత రాయబారి డాక్టర్ సుహెల్ ఖాన్ భారతీయ హజ్ యాత్రికుల సజావుగా ప్రయాణం కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. యాత్రికులు ఎదుర్కొంటున్న ఏవైనా సంభావ్య సవాళ్లను అర్థం చేసుకోవడానికి వారితో సమావేశమయ్యారు.రియాద్లోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్ఫామ్ ఎక్స్ లో డాక్టర్ ఖాన్ తనిఖీ పర్యటన చిత్రాలను పంచుకున్నారు. “రాయ బారి డాక్టర్ సుహెల్ ఖాన్ ఈరోజు మక్కాలో వివిధ భారతీయ రాష్ట్రాల యాత్రికులను కలిశారు. వారి సంక్షేమం ఆందోళనల గురించి అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం భారత యాత్రికుల సౌలభ్యం భద్రతను నిర్ధారించడానికి, వారి ఆధ్యాత్మిక హజ్ ప్రయాణాన్ని ఇబ్బంది లేకుండా చేయడానికి కట్టుబడి ఉంది” అని పేర్కొంది. “రాయబారి ఖాన్ భారతీయ యాత్రికుల కు సేవ చేయడానికి మక్కాలో ఏర్పాటు చేసిన వివిధ క్రియాత్మక డెస్కులు, బ్రాంచ్ కార్యాలయాలు, డిస్పెన్సరీలను తనిఖీ చేశారు.





ఆయనతో పాటు కాన్సుల్ (హజ్) ముహమ్మద్ అబ్దుల్ జలీల్ మరియు ఇతర సమన్వయకర్తలు ఉన్నారు.మక్కాలోని అజీజియా లో రవాణా ఏర్పాట్లను రాయబారి డాక్టర్ ఖాన్ మరియు కాన్సుల్ (హజ్) జలీల్ సమగ్రంగా సమీక్షించారని రాయబార కార్యాల యం పేర్కొంది. అజీజియా రవాణా సేవలు సజావుగా పనిచేస్తు న్నాయని భారత హజ్ మిషన్ యాత్రికులకు వారి నివాసాల నుండి హరామ్ షరీఫ్కు 24 గంటల రవాణా సౌకర్యాన్ని కల్పిస్తోందని కూడా పేర్కొంది.ఈ సంవత్సరం భారతదేశం మొత్తం హజ్ కోటా 175,000 మంది యాత్రికులు కావడం గమనార్హం. భారత యాత్రికుల మొదటి బ్యాచ్ మే 4న శ్రీనగర్ నుండి బయలుదేరింది.రియాద్లోని భారత రాయబార కార్యాల యంతో పాటు, జెడ్డాలోని భారత కాన్సులేట్ జనరల్ కూడా చక్కగా వ్యవస్థీకృత సమగ్రమైన హజ్ ఆపరేషన్ను నిర్ధారిం చడానికి అనేక అదనపు చర్యలను చేపట్టిందనీ పేర్కొన్నారు.

# ఈ నెల 20 న సెంట్రల్ లేబర్ ఆఫీసు ముందు ధర్నా

**హైదరాబాద్:** జాతీయ కార్మిక సంఘాల తెలంగాణ శాఖల సమావేశం హిమాయత్నగర్లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యా లయం హిమాయత్నగర్లో శనివారం ఎఐటియుసి రాష్ట్ర అధ్య క్షులు యం.డి.యూసుఫ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఎఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు, టియుసిఐ నాయకులు పాల్గొన్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితులు, యుద్ధవాతావరణం దృష్ట్యా కార్మిక సంఘాలు 20.05.2025న తలపెట్టిన దేశవ్యాపిత సమ్మెను 2025 జుల్కై 9వ తేదీకి వాయిదా వేసి రాష్ట్ర రాజధానుల్లో, జిల్లా కేంద్రాలలో ధర్నాలు/ నిరసనలు/ ర్యాలీలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపుపై చర్చించిన కార్మిక



సంఘాలు 20.05.2025న కార్మిక వ్యతిరేక కోడ్లను వెంటనే రద్దు చేసి, రద్దు చేసిన కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సెంట్రల్ లేబర్ ఆఫీసు, విద్యానగర్ వద్ద ధర్నా నిర్వహించి లేబర్ అధికారులకు మెమోరాండం సమర్పించాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, రాష్ట్ర నాయకులు టి.నర్సింహ్మారెడ్డి, బి.వెంకటరాజం, బిహెచ్ఇఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కుమార స్వామి, ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలి

**రామన్నపేట:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగు లు, లారీల కొరతను నివారించి కొనుగోళ్ళను వేగవంతం చేసి పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, సిరిపురం గ్రామంలోని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీ లించిన అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసు కొని, మాట్లాడుతూ సిరిపురం కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగు ల కొరతతో రెండు రోజులుగా కాంటాలు నిలిచాయని, దీని మూలంగా హమాలీలు కూడా పని దొరకక ఖాళీగా ఉండాల్సి వస్తుందని అన్నారు. 10వేల గన్నీ బ్యాగులు కావాల్సి ఉండగా కేవలం 5వేల బ్యాగులు మాత్రమే పంపుతున్నారని అన్నారు.



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ కాంటాలు పూర్తి కాకపోవడంతో పట్టాల కిరాయి పెరిగి, వర్షాలకు ధాన్యం నాని రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుం దన్నారు. కొనుగోలు కేంద్రానికి ఒకే లారీ రావడంతో కొనుగోళ్ళు ఆలస్యం అవుతున్నాయని, అదనంగా లారీలను పంపి మార్కెట్ అయిపోయిన దగ్గఱ హమాలీలను ధాన్యం నిల్వ ఉన్న దగ్గర ఉపయోగించుకోవాలని నిర్వాహకులను కోరారు. లోడ్ చేసిన లారీని 12 గంటల్లో అన్లోడ్ చేసి కాంటా పడిన రైతులకు 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. వాతావరణం మార్పులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పై అధి కారులు కొనుగోళ్ళను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నర్సింహా, దాడి మల్లారెడ్డి, కునూరు గణేష్, బైరెడ్డి మల్లారెడ్డి, అంబటి యాదిరెడ్డి, మార్త భూపాల్, రైతు ఎగ్గే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులపాటు ఆయుష్మాన్ శిబిరాలు నిర్వహించాలి

**మహబూబాబాద్:** శనివారం నుండి నెల రోజుల పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో,ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో,అన్ని గ్రామాలలో రక్త పోటు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.ప్రపంచ రక్తపోటు దినోత్సవంను పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం “మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి, దానిని నియంత్రించండి, ఎక్కువకాలం జీవించండి” అనగా క్రమం తప్పకుండా రక్తపోటు తనిఖీల ప్రాముఖ్యత, ఆరోగ్యంపై రక్తపోటు ప్రభావం, నివారణ, గుర్తింపు, చికిత్స పాత్ర గురించి క్షేత్ర స్థాయి లో పని చేసే ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీని కొరకై అన్నిశాఖలు, మీడియా మరియు స్వచ్ఛంద సేవా బృందాలు సమన్వయము చేసుకొని అవగాహనను ప్రోత్సహిం




చడానికి సహకరిస్తాయని పేర్కొన్నారు. అధిక రక్తపోటుప్రభావం వలన గుండె జబ్బులు, స్ట్రోక్ మరియు మూత్రపిండాల వైఫల్యానికి ప్రధాన కారణం కావొచ్చు అన్నారు. ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రక్తపోటు నియంత్రించడానికీ జీవన శైలిలో మార్పులు అనగా వాకింగ్, సైక్లింగ్, రన్నింగ్, యోగ మొదలైనవి ప్రతిరోజు చేయడం , వ్యాయామం చేయడం, అధిక బరువు ఉన్న సందర్భంలో బరువు తగ్గడం, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, చక్కెరను తగ్గించడం , ఆహారంలో ఎక్కువ పొటాషియం మరియు తక్కువ సోడియం తీసుకోవడం, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని నివారించడం మద్యపానానికి దూరంగా ఉండటం ధూమపానం మరియు అధిక ఒత్తిడిని తగ్గించడం మంచి ప్రశాంతమైన నిద్రను పోవడం వెల్లుల్లి లేదా వెల్లుల్లి సారం సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకోవడం తగినంత ఆరోగ్యకరమైన అధిక ప్రోటీన్ ఆహారాలు తీసుకోవడం, కెఫిన్ తగ్గించడం లాంటివి చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్ కుమార్, డిప్యూటీ జిల్లా మాస్ మీడియా ఆఫీసర్ కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య' విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, పురుషోత్తం, శారద, గీత, హెచ్ఈఓ లు రామకృష్ణ, కేఎల్ఎన్ స్వామి, లోక్య ఎన్హెచ్ఎం డిపిఓ నీలోహన, నీలిమశ్వేత, అశోక్, అరుణ్,మనోహర్, సౌమిత్, రాజ్ కుమార్,వసంత, త్రివేణి, సిహెచ్ఓ రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కాలనీకి రక్షిత మంచినీరు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలకు సైతం రక్షిత మంచి నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసుల కోసం 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న పైపులైన్ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి మంచినీరు అందించాలని లక్ష్యంతో నూతన రిజర్వాయర్లు, పంపు హౌస్ లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నూతన కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని.. వాటిలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, ప్రధాన కార్యదర్శి మాణిక్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం






**ఘట్కేసర్:** మేడ్చల్ నియోజకవర్గం, ఘట్కేసర్ మున్సిపాలిటీ, ఘట్కేసర్ గ్రామంలో నాభిశిల బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం లో శనివారం పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఎమ్ ఎల్ఏ చామకురా మల్లా రెడ్డి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాజీ ఎమ్ ఎల్ ఏ సుదీర్ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ ,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్,ఘట్కేసర్ మాజీ చైర్మన్ పావని జంగయ్య యాదవ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ద

# దివాళాతీసే చట్టాలను ఉపసంహరించాలి




**నెల్లికుదురు:** వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే చట్టాలను వెంటనే ఉపసంహరిం చాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండారు ఐలయ్య గుజ్జు దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంఘం తొర్రూరు,పెద్ద వంగర, నెల్లికుదురు మండలాల సంయుక్త నిర్మాణ జనరల్ బాడీ నెల్లికుదురు మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఊడుగుల లింగన్న,ఇరుగు నాగన్న,అనిల్,నక్క యాకన్న, సాజన్, వెంకన్న, ఉప్పలయ్య,రమేష్,రాములు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిటి రోడ్డు పనులు ప్రారంభించాలి



**ఇనుగుర్తి:** మండలంలోని మీట్యా తండా నుంచి పంతులు తండా వరకు నిలిచిపోయిన బిటి రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ నాయకులు బానోతు నరేష్,గుగులోతు రవి నాయక్,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం వారు మీడియాతో మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ రూ.2 కోట్ల 15 లక్షలతో ఆర్ అండ్ బి నుంచి మీట్యా తండ వరకు బి టి రోడ్డు వేశారని,రూ.1 కోటి 12 లక్షలతో మీట్య తండా నుంచి పంతులు తండా వరకు బీటీ రోడ్డు మంజూరు చేయించి ప్రారం భించే క్రమంలో ఎలక్షన్ మూలంగా నిలిచిపోయిందన్నారు.
సంబంధిత తండావాసులు పలుమా ర్లు ప్రస్తుత ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని,వర్షాకాలం వస్తున్నం దున వెంటనే బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు.బానోతు రవి,బానోతు బాలు పాల్గొన్నారు.

# నూతన వధువును ఆశీర్వదించిన పల్లా సుందర్ రాంరెడ్డి



**జనగామ:** దేవరుప్పుల మండలం, నీర్మాల గ్రామానికి చెందిన మేడ బిక్షపతి-సుశీల దంపతుల కూతురు నందిని ని వారి ఇంటికి వెళ్ళి నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి.వారి వెంట బిఆర్ఎస్ మండల,గ్రామ నాయకులున్నారు.

# మన కుటుంబం సినిమాను ఆదరించాలి

**జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు:** పల్లెటూరి నేపథ్యంలో తెరకెక్కిన 'మన కుటుంబం సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని సినీ నిర్మాత కలకొండ నరసింహులు, సినీ హీరో రవివర్మ, తల్లోజు ఆచారి కోరారు.పల్లెటూరి నేపథ్యంలో తెరకెక్కిన స మన కుటుంబం శనివారం ఆమనగల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో మొదటి రోజు పూజా కార్యక్రమానికి మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, నిర్మాత నరసింహులు, హీరో రవి వర్మ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల జీవన స్థితిగతులు, పల్లెటూరి నేపథ్య కోణంలో సినిమాను తెరకెక్కించినట్లు వారు తెలిపారు.



మూడు గంటల సినిమా ప్రజలను వినోదం, ప్రేమ, కుటుంబ నేపథ్యంలో 4 పాటలు, 3 ఫైటింగ్ లతో ఎంతో ఆకట్టుకుంటుం దని వెల్లడించారు . సినిమాలో సినీ హీరో సుమన్, అన్నపూర్ణమ్మ, మురళీధర్ గౌడ్ ముఖ్యపాత్రలో నటించిన తెలిపారు. సినిమా హీరో, హీరోయిన్లను ఏకతాటి పైకి వచ్చి సినిమాకు చక్కని సందేశాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆమనగల్లు, అచ్చంపేట, కర్మన్ గట్టు, కూకట్పల్లి, మల్కాజిగిరి, ఉప్పల్, అత్తాపూర్, శాలిబండ, బంజారాహిల్స్, కాచిగూడ, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, ముసరాంబాగ్, ఎర్రమంజిల్, తదితర థియేటర్లో సినిమా ప్రదర్శింపబడుతుందని, ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్,అజిలాపూర్ మొగులయ్య, కాంగ్రెస్ నేత మల్లెపల్లి జగన్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు..

# దీపికకు గణితంలో పీహెచ్డీ

**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లా హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని దీపిక ఏ.ఆర్. డాక్టరేట్ కు అర్హత సాధించారు. లీనియర్, నాన్-లీనియర్, ఎక్స్ పోనెన్షియల్ స్ట్రెచింగ్ షీట్ పై నానో ఫ్లూయిడ్ల వేడి, ద్రవ్యరాశి బదిలీ విశ్లేషణకు సంఖ్యా విధానం అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. గోవర్ధన్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ దీపిక చేసిన పరిశోధన నానో ఫ్లూయిడ్లతో కూడిన సంఖ్యా మోడలింగ్, ఉష్ణ బదిలీ దృగ్విషయాలపై వినూత్న అంతర్దృష్టులను అందిస్తుందని తెలిపారు. ఇది ఇంజనీరింగ్, మెటీరియల్ సైన్సెస్ లో పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోందన్నారు. అంతేగాక, ఈ పరిశోధనలో భాగంగా, డాక్టర్ దీపిక నాలుగు పరిశోధనా పత్రాలను స్కోపస్ ఇండెక్స్ జర్నల్ లో ప్రచురించినట్టు తెలియజేశారు.డాక్టర్ దీపిక సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధి పతులు, అధ్యాపకులు, సిబ్బం ది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నా రు.డాక్టర్ దీపిక సాధించిన విజయం,



ఆయా విభాగాల లో అత్యాధునిక పరిశోధన, విద్యా నైపుణ్యాన్ని పెంపొం దించడంలో గీతం యొక్క నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : తహశీల్దార్ సుదర్శన్ రెడ్డి

**హయత్‌నగర్:** అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం సర్వే నెంబర్లు 10/95, 10/96 ల లోని ప్రభుత్వ భూమి గతకొంత కాలంగా ఆక్రమణకు గురైందని అట్టి ఆక్రమణ గ్రామానికి చెందిన తాజా మాజీ నాయకుడు బ్రతుకు తెరువు కోసం పట్నం వచ్చి కూలినాలి చేసుకొని సంపాదించిన డబ్బుతో సొంత ప్లాట్ కొనుక్కోవాలనుకునే అమాయకపు ప్రజలను టార్గెట్ చేసి నాలుగు, ఐదు లక్షలకు అమ్మగా తాము డబ్బు పెట్టి కొనుక్కున్నాం అని అది ప్రభుత్వ భూమి అని తెలియక అమాయ కపు ప్రజలు నిర్మించిన పలు నిర్మానాలను అబ్దుల్లాపూర్ మెట్ తహసిల్దార్ బీ.సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ఐ ఇందిర రాణి,



సర్వేయర్ జ్యోతిలు సిబ్బంది తో కలిసి, ఇది ప్రభుత్వ భూమి అని అట్టి నిర్మాణాలపై జేసీబీ లతో కూల్చి వేయించడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ హెచ్చరిస్తూ అట్టి భూమి ప్రభుత్వ భూమిగా సూచిస్తూ హెచ్చరికలు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది.ఇదెక్కడి న్యాయం మహాప్రభో అంటూ బోరున విలపి స్తున్న ప్లాట్స్ కొనుగోలుదారులు : అది ప్రభుత్వ భూమి అని తెలియక పైసా పైసా కూడబెట్టి తమకంటూ ఒక స్థావరం ఏర్పర చుకున్న తరువాత అమ్మిన వ్యక్తిని వదిలేసి నిరుపేదలమైన మా ఇండ్లు కూల్చి మమ్మల్ని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజ సం అంటూ గగ్గోలు పెడుతున్న పేదవారి గోడు వర్ణనాతీతం.

# పుట్టపాక టిడిపి గ్రామ శాఖి ఎన్నిక

**సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అవ్వాలి సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు రాపోలు నర్సింహ, మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య విచ్చేసి నూతన కమిటీని వేయడం జరిగింది.గ్రామ శాఖ అధ్యక్షులుగా బొల్లేపల్లి భగవంతయ్య,ఉపాధ్యక్షులు అనుముల చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి అంజయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఐటి పాముల వెంకటేశం, గోలి వెంకటేశం, తునగల హనుమంతరావు, పానుగంటి నరసింహారావు, అప్పిడి మల్లారెడ్డి, కోశాధికారి దేవరపల్లి జనార్ధన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ



సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.పార్టీ బలోపేతానికి మా వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అడ్ హాక్ కమిటీ మెంబర్ శ్రీపతి రామ్ రెడ్డి,కొలను వేణుగోపాల్ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుందారపు యాదయ్య, టిడిపి కార్యకర్తలు ఈదుల ముత్యాలు,వై. శ్రీనివాస్,జి.రామలింగం,జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనాలంటూ రైతుల ధర్నా



**సిద్దిపేట:** నెలరోజులైన ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ రూరల్ మండలం బండచెర్లపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు, హామాలీల తీరును నిరసిస్తూ శనివారం సిద్దిపేట-ముస్తాబాద్ రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. అధికారులు, కొనుగోలు సెంటర్ నిర్వాహకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతుల ధర్నాతో ట్రాఫిక్ జామైంది. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ ఛైర్మన్ నల్లా నరేందర్‌రెడ్డి, రూరల్ పోలీసులు ఘటనా స్థలానికొచ్చి రైతులను సముదాయించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నడుస్తోన్న కాంటాతో పాటు అదనంగా మరో కాంటాను ఏర్పాటుచేయిస్తానని నరేందర్‌రెడ్డి హామీనిచ్చారు. దీంతో రైతులు శాంతించారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ వారం పదిరోజుల్లో కొనాల్సిన వడ్లను నెలరోజులైన కొనడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో మాదిరిగా వెంటవెంటనే కొనుగోళ్లు చేయాలని కోరారు. లేదంటే ఇంకా భారీ ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం



**నాగారం:** సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఈటూరు అత్యంత వైభవోపేతంగా గ్రామస్తులంతా ఏకధాటిపై గ్రామంలో శనివారం డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా బొడ్రాయి(నాభి శిల) ప్రతిష్టాపనకు వైదికంగా బ్రహ్మశ్రీ కొండగడప హరిప్రసాద్ శర్మ పురోహితులు కాశీ లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో నాభిశిల సుబ్రమణ్య స్వామి ప్రతిష్టాపన కార్యక్రమలో గణపతి పూజ మంగళతోరణాలు పుణ్యాహవచనం రక్షాధారణ మండప పూజలు జలాభిషేకాలు అగ్ని మదన కార్యక్రమం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి ఇంటింటికి జలబిందులతో బొడ్రాయికి మంగళహారతులు కొబ్బరికాయలు జలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతరెడ్డిరాజగోపాల్ రెడ్డి చిల్లర చంద్రమౌళి గోడిశాల యాదగిరి కన్నెబోయిన యాదగిరి బిక్షపతి యాదగిరి వెంకన్న శ్రీనివాస్ ప్రవీణ్ నాగార్జున మహేష్ రమేష్ వెంకన్న ఆచార్యులు శేషగిరి వేణు శాస్త్రి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు ఫీజులకు అడ్డుకట్ట



పిల్లలు చదువుల్లో రాణించాలని, ఉన్నత స్థాయిలో వారి భవిష్యత్తు ఉండాలని తల్లిదండ్రులు కలలు కంటుంటారు. వారి చదువుల కోసం తమకు అంతటి ఆర్థిక స్తోమత లేకపోయినా, అవసరమైన ఖర్చులు తగ్గించుకుని లేదా అప్పులు చేసి, ఆస్తులు అమ్మి త్యాగం చేస్తుంటారు.అయితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలనే ఆశ్రయించడం జరుగుతోంది. కానీ ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీ రానురాను మితిమీరిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్యపై ఇటీవల ఢిల్లీలోని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన బాట పట్టడం చివరకు ఫలించింది. ఈ అత్యధిక ఫీజుల జులుంకు అడ్డుకట్ట వేయడానికి ఢిల్లీ ప్రభుత్వం ఫీజుల స్థిరీకరణ, నియంత్రణ బిల్లు 2025 ముసాయిదా బిల్లును అమలు లోకి తీసుకురావడం సాహసోపేత నిర్ణయం అని చెప్పవచ్చు.దీనివల్ల ఢిల్లీలోని 1677 పాఠశాలలు, ఎయిడెడ్, నాన్ ఎయిడెడ్ లేదా ప్రయివేట్ అయినా ఫీజులకు సంబంధించిన పూర్తి మార్గదర్శకత్వం, విధానాన్ని నిర్ణయించడానికి వీలవుతుంది. ఈ నిబంధనలు అమలు చేయడానికి మూడు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాల మౌలిక సదుపాయాల ఆధారంగా మూడు సంవత్సరాల పాటు ఫీజులను ఈ ప్యానెళ్లు నిర్ణయిస్తాయి. ఫీజుల నిర్ణయంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాత్ర వహిస్తారు. ఢిల్లీలో ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు గత మూడేళ్లలో 50 నుంచి 80 శాతం పెరిగాయి. ఢిల్లీలో సగానికి సగం స్కూళ్లన్నీ ప్రైవేట్‌వే. జాతీయ స్థాయిలో ఈ సంఖ్య మూడోవంతుగా ఉంది. ప్రభుత్వ స్కూళ్లలో చదువులకు కనీస వసతులు లేకపోవడంతో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూళ్లను ఆశ్రయించవలసి వస్తోంది. దీనికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లేకపోవడం కూడా లోటు అవుతోంది. ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థుల అడ్మిషన్లు పరిశీలిస్తే రానురాను పెరుగుతున్నాయి.2010లో 20 శాతం అడ్మిషన్ల నుంచి 2023లో 46% వరకు పెరగడం గమనార్హం. డిమాండ్‌కు తగ్గట్టు స్కూళ్ల చదువుల్లో నాణ్యత ఉండడం లేదు. చదువుల వ్యాపారంలో బోధన ఎంత నాసిరకంగా ఉన్నా లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో చదువులు అత్యంత ఖరీదుగా మారుతున్నాయి. జవాబుదారీతనం లోపిస్తోంది. ఆశావహులైన మధ్య తరగతి వర్గాలు తక్కువ నాణ్యత కలిగిన చదువులకు ఎక్కువగా ఖర్చు పెట్టవలసి వస్తోంది. ఫీజులను భరించే స్తోమత లేక విద్యార్థుల తల్లిదండ్రులు నిస్సహాయంగా దిక్కులు చూస్తున్నారు. ఈ పరిస్థితిపై ఢిల్లీలోని ప్రైవేట్ స్కూళ్ల వ్యవహారంపై పరిశీలనకు ఏర్పాటైన జడ్జీ నేతృత్వ కమిటీ ఢిల్లీలో 449 ప్రైవేట్ స్కూళ్లు అత్యధిక ఫీజులను గుంజుతున్నాయని గుర్తించింది. అయితే దీనికి అడ్డుకట్ట వేయడంలో విఫలమవుతున్నారు. ప్రభుత్వ విధానపరమైన లోపాలే దీనికి కారణం.బెంగళూరు నుంచి ఢిల్లీ వరకు గత మూడేళ్లుగా 50 నుంచి 80 శాతం పెరిగాయని సర్వేలో తేలింది. దేశంలోని 309 జిల్లాలకు సంబంధించి 31,000 మంది విద్యార్థుల తల్లిదండ్రులను సర్వే చేయగా, 93 శాతం మంది తల్లిదండ్రులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ఫీజులను నియంత్రించలేక పోతున్నాయని నిందించారు. దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఫీజుల భారం పై మార్చి, ఏప్రిల్ నెలల్లో 100 ఫిర్యాదులు అందాయని లోకల్ సర్కిల్స్ సంస్థాపకుడు సచిన్ టపారియా చెప్పారు. 8 శాతం మంది తమ పిల్లల స్కూలు ఫీజులు 80 శాతం వరకు పెరిగాయని చెప్పగా, 36% మంది 50 నుంచి 80% వరకు పెరిగాయని ఉదహరించారు. మరో 8 శాతం మంది 30 శాతం నుంచి 50% వరకు పెరిగాయని తెలిపారు. మొత్తం మీద 44% మంది తమ పిల్లల ఫీజులు గత మూడేళ్లలో 50% నుంచి 80% వరకు పెరిగాయని వివరించారు. 46 శాతం మంది ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలతో చర్చించినా ప్రయోజనం కనిపించలేదన్నారు. 47 శాతం మంది తమ రాష్ట్రాలు ఈ సమస్యను అసలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మొత్తం మీద 93% మంది రాష్ట్ర ప్రభుత్వాలు స్కూళ్ల ఫీజులను అదుపు చేయలేకపోతున్నాయని ఆరోపించారు. ప్రైవేట్ స్కూళ్లు ముఖ్యంగా అంతర్జాతీయ ప్రమాణాల విద్యా విధానాన్ని ఏవైతే అందిస్తాయో ఆయా స్కూళ్లు అత్యధిక ఫీజులను గుంజుతున్నాయి. ధనిక వర్గాలు ఈ భారాన్ని తేలికగా భరించగలుగుతున్నారు. మధ్యతరగతి, సామాన్య వర్గాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పిల్లల చదువులకోసం అత్యవసరమైన ఖర్చులను తగ్గించుకోవడం లేదా అప్పు చేయడమో చేస్తున్నారు.ఈ నేపథ్యంలో భరించగలిగే ఫీజులతో నాణ్యమైన విద్య పిల్లలకు అందేలా సహకరించాల్సిన అవసరం ఉంది. మౌలిక సౌకర్యాలు కూడా కల్పించవలసి ఉంది. ఈ ఫీజుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ ఉత్తర్వులేవీ జారీ కాలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో విద్యా విభాగం జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. విద్యామంత్రిత్వశాఖకు చెందిన యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యుడిఐఎస్‌ఇం) నివేదిక ప్రకారం దేశంలో 202324లో స్కూళ్లలో విద్యార్థుల నమోదు 24.8 కోట్లకు తగ్గిందని తేలింది. అంతకుముందటి సంవత్సరాలతో పోలిస్తే కోటి మంది స్కూళ్లకు వెళ్లడం లేదని తెలిసింది. ఇది 201819 తో పోలిస్తే 26.02 కోట్ల నుంచి 6% తగ్గినట్టు చెప్పవచ్చు. ఈ విధంగా నమోదు తగ్గిపోవడం ప్రస్తుత విద్యావిధానాల సమర్ధ తపై ఆందోళన కలిగిస్తోంది. తగిన లక్షాలను అమలు చేయడం తప్పనిసరి.

# పాక్ ఆక్రమ కాశ్మీర్ పోరు చేపట్టాలి !

కాశ్మీర్ లేకుంటే పాక్ బతుక జాలదు. రాజకీయాల్లో రాణించాలంటే కాశ్మీర్ అంశం కావాలి. కాశ్మీర్ అంశం లేకుంటే మిలిటరీని పట్టించుకోరు. కాశ్మీర్ లేకుంటే ఉగ్రవాదులు మనజాలరు. ఇన్నిరకాలుగా కాశ్మీర్‌తో పాక్ రాజకీయాలు ముడిపడి ఉన్నాయి. దీనంతటికీ విభజన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం, కాశ్మీర్ విషయంలో నెహ్రూ అనుసరించిన మెతకవైఖరి కూడా కారణం. ఆ తరవాత అధికారం చేపట్టిన కాంగ్రెస్ దీనిని కొనసాగించడం వల్ల కూడా కాశ్మీర్ రావణ కాష్టంలా మారింది. భారత్‌లో అలజడి సృష్టించేందుకు పాక్ చేస్తున్న ప్రయత్నాలు ఈ నాటివి కాదు. భారత్ నుంచి విడివడ్డ నాటి నుంచి అంటే 1947 నుంచి కుట్రలు పన్నుతూనే ఉంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి తీవ్రవాదులను దేశం దాటించాలని అక్కడి సైన్యం చూస్తోంది. సరిహద్దుల్లో తీవ్రవాదలును చొప్పించేందుకు సిద్దంగా ఉన్న పాక్ సైన్యం కాల్పుల ద్వారా తరచూ దృష్టి మరల్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. సరిహద్దులో పాకిస్థాన్ పదేపదే కాల్పులకు తెగబడుతున్న తీరు దాని కుత్సిత బుద్ధికి నిదర్శనంగా చెప్పుకోవాలి. పాక్‌కు మాటల తో సమాధానం చెప్పలేమని గతానుభవాలను బట్టి తెలుసుకోవాలి. పాక్‌లో అంతర్గ సంక్షోభాలు వచ్చిన ప్పుడల్లా ఇలా భార్‌తపైకి దాడులకు దిగుతారు. పాకిస్తాన్ ప్రజలను రెచ్చ గొట్టేందుకే కాశ్మీర్ విషయంలో ఎప్పుడూ వివాదం సృష్టిస్తూనే ఉంటారు. ఆక్రమిత కాశ్మీర్ ఇప్పటికీ ఈ సమస్య రాజుకుంటూనే ఉంది. దౌత్య పరంగా తప్పటడుగుల వేయడంతో భారత్‌కు తిప్పలు తప్పలేదు. ఇప్పటికైనా మోడీ దీని పరిష్కారాన్ని చేతల్లోకి తీసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారానికి తెగువ చూపారు. కాశ్మీర్‌లో జరుగుతన్న హింసాకాండ వెనక పాక్ ప్రోద్బలం నిరంతరాయంగా సాగడానికి కాంగ్రెస్ పాలకులు దోహదపడ్డారు. అందుకే 370 ఆర్టికల్ తరవాత కాశ్మీరీల్లో ఇప్పుడిప్పుడే ఆత్మస్థయిర్యం వచ్చింది. బతకాడానికి అవకాశాలు వచ్చాయి. ఇంతకాలం ఉగ్రవాదులకు భయపడి బతికే వారు. ఇప్పుడే అక్కడా స్వేచ్ఛా పవనాలు వీచాయి. ఈ క్రమంలో దీనిని తట్టుకోలేని పాక్పహల్గామ్ దాడితో మళ్లీ చిచ్చు రగిల్చే ప్రయత్నం చేసింది. అయితే దీనికి ప్రభుత్వం దీటైన జవాబివ్వడం ద్వారా గతంలో లాగా మీ ఆటలు సాగవని మోడీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. 370 ఆర్టికల్ రద్దు తరవాత ప్రశాంతంగా ఉంటున్న కాశ్మీర్‌లో ఈ మధ్యకాలంలో మళ్లీ ఉగ్రవాదుల బరితెగింపు మొదల య్యింది. పాక్‌లో ప్రభుత్వం మారినా పరిస్థితి మారలేదనడానికి ఇది నిదర్శనం. అడపాదడపా హిందువులు లక్ష్యంగా ఉగ్రమూకలు



కాల్పులకు తెగబడుతూ ..పహల్గాం ద్వారా రక్తపుటేరులు పారించారు. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదాను అడ్డం పెట్టుకుని అక్కడ రాచరికం అనుభవించిన అబ్దుల్లాలో, ముఫ్తీలు కూడా కాశ్మీర్‌లో తమ పెత్తనం కొనసాగేలా చూస్తుంటారు. కాశ్మీర్‌లో ఇప్పటికే 75శాతం పండిట్లను ఊచకోత కోసారు. ఉన్నవారు ఊరు విడిచి వెళ్లిపోయారు. దేశంలో ఎక్కడో ఓ చోట తలదాచుకుంటున్నారు. అయినా వారికి న్యాయం చేయాలన్న జ్ఞానం ఈ నేతలకు లేదు. కాశ్మీర్‌లో శాంతియుత పరిస్థితులు నెలకొనడం అత్యావశ్యకం. అక్కడి అమాయక ప్రజలు ఉగ్రమూకల కారణంగా జీవితాలు కోల్పోరాదు. వారు ఏ మతం వారైనా సామాన్యులే అన్న విషయం గుర్తించాలి. అందుకే ఇక కాశ్మీర్ విషయంలో తేలాల్సింది పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య మాత్రమే. దీనిని అంతర్జాతయ సమస్యను చేయడం ద్వారా పాక్ పీచమణచాలి. కాశ్మీర్‌పై నానాయాగీ చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటూ భారత్‌ను చికాకు పెట్టే పాక్ కుతంత్రాలకు దీటుగా కఠినంగా జవాబివ్వాలి. పాక్ ఆక్రమిత కాశ్మీరీలు కూడా అక్కడ అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతు న్నారు. తమను భారత్ కాశ్మీర్‌లో కలపాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ సమయంలో 370 ఆర్టికల్ రద్దు తరవాత పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజలు స్వచ్ఛందగా అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులకు కృషి చేస్తూనే ఆక్రమిత కాశ్మీర్ స్వాధీనానికి అడుగులు వేయాలి. పాక్‌ను దెబ్బ కొడుతూనే పివోకెను స్వాధీనం చేసుకోవాలి. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదు కనుక ఏ మాత్రం తేడా వచ్చినా పాక్‌ను దెబ్బకొడుతూనే ఉండాలి. అలాగే దేశం యావత్తూ కేంద్రం తీసుకుంటున్న చర్యలు స్వాగతించాలి. జమ్మూ-కశ్మీర్ అంశంపై భారత్, పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ స్వరాన్ని పెంచి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లక్ష్యంగా నినదించాలి. నిజానికి తమ అజెండా ఇక పాక్ ఆక్రమిత కాశ్మీర్ అని చెప్పడం ద్వారా సమస్యపై పాక్‌కు సవాల్ విసిరారు. కేంద్రం ఈ విషయంలో స్పష్టత ఇచ్చింది. ఉగ్రవాదం, పివోకెలే తమ అజెండా అని తేల్చింది. ఇంతకాలం కాశ్మీర్ సమస్యను అడ్డుగా పెట్టి అరాచకం చేస్తున్న పాక్‌కు కనువిప్పు కలిగించాలి. ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని ఆపనంత కాలం పాకిస్థాన్‌తో చర్చలు అసాధ్యమని ఆపరేషన్ సిందూర్ తరవాత భారత్ స్పష్టం చేయడంతో పాటు, పాక్ కుతంత్రాలను ప్రపంచానికి తెలియచేసారు. ఒకవేళ పాక్‌తో చర్చలు జరపాల్సి వస్తే అవి పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) పైనే ఉంటాయని తేల్చి చెప్పారు. ఇది కాక మరో అంశంపై సంప్రదింపులు ఉండబోవని కుండబద్దలు కొట్టారు. ఉగ్రవాదం ద్వారా భారత్‌ను అస్థిరపరిచి విచ్ఛిన్నం చేయాలని పాక్ కుట్ర పన్నుతోందని ప్రపంచం యావత్తూ గుర్తించిన నేపథ్యంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎజెండాగా పనిచేయాలి. 370 రద్దు తర్వాత ఇప్పుడు పీవోకే ప్రజలు భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. పాక్ అక్రమ కబ్జా నుంచి పీవోకేకి విముక్తి కల్పించి, భారత్‌లో అంతర్భాగంగా మార్చాలన్న వారి కలను సాకారం చేయాలి. పీవోకే రాజధాని ముజఫరాబాద్‌ను మనం స్వేచ్ఛగా సందర్శించే రోజు రావాలని ప్రార్థిద్దాం. ఇదే క్రమంలో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల అణచివేతపై పోరాడాలి. అలాగే మన కాశ్మీర్‌లో అశాంతి రాజేస్తున్న ఉగ్రమూకలను చీల్చి చెండాడాలి. పరిస్థితులు ఏమాత్రం చేయి దాటిపోకుండా భద్రతా బలగాలు కృషి చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా పాక్ తన ప్రేలాపనలు ఆపడం లేదు. మొత్తంగా కశ్మీర్‌లో పరిస్థితులను చక్కదిద్దేందుకు కొన్నేళ్లుగా కేంద్రం తీసుకున్న చర్యలు విఫలం అయ్యేలా స్థానిక నేతలు, పాక్ ప్రేరేపిత సంస్థలు పనిచేస్తూ వచ్చాయి. మరోమారు కాశ్మీర్‌లో వేలుపెట్టకుండా పాక్‌కు గట్టి బుద్ది చెప్పాలి. అలాగే కాశ్మీర్‌లో ఉగ్రమూకల ఏరివేతను మరింత సవాల్‌గా తీసుకోవాలి. అక్కడ ఉగ్రవాదులు కాలుపెట్టకుండా కఠినంగా వ్యవహరించాలి. ఉగ్రమూక లకు అండగా నిలుస్తున్న వారు ఎంతటి వారైనా బుద్ది చెప్పాలి. స్థానికమప్రజల అండ లేకుండా చేయాలి. నాయకులైతే కోర్టు బోనులో నిలబెట్టాలి. వారికి ఆశ్రయం కల్పిస్తున్న వారిని గుర్తించి వారిని కూడా ఏరిపడేయాలి.

# కాశ్మీర్ అంశమే పాక్ జీవనాడి

**- అది లేకుంటే అక్కడ ఆర్మీ లేదు**

**- భారత ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్**

**న్యూఢిల్లీ,:** ఆర్థిక పరంగానే కాదు.. పాకిస్థాన్ అన్ని విధాలుగా పతనమైన దేశమని ఆర్మీ మాజీ చీఫ్ నిర్మల్ చందర్ విజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పాక్ అబద్ధాల పుట్ట అని.. వాళ్లను అస్సలు నమ్మొద్దని చెప్పారు. ఆ దేశాన్ని ప్రభుత్వం కాదు.. ఆర్మీనే నడుపుతోందన్నారు. అన్ని విధాలుగా పతనమైన పాక్‌ను కశ్మీర్ అంశమే ఐక్యతగా ఉంచుతోందన్నారు. అన్ని సమస్యల్ని కప్పిపుచ్చుకోవడానికి కశ్మీర్‌ను ఒక ఆయుధంగా అక్కడి నేతలు, ఆర్మీ మలచుకుందన్నారు. భారత్ ఎంత శక్తిమంతమైన దేశం, మనం ఎంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామో మొత్తం ప్రపంచం ఇప్పుడు అర్థం చేసుకుంటోందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైనికాధికారులు ఇచ్చిన ఫస్ట్ బ్రీఫింగే దీనికి సరైన ఉదాహరణ అని ఆయన మెచ్చుకున్నారు. విదేశీ వ్యవహారాల శాఖ సెక్రెటరీతో కలసి ఇద్దరు మహిళా అధికారులు మాట్లాడిన తీరు, ఆపరేషన్ సిందూర్ గురించి వివరించిన విధానం అదిరిపోయిందన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది భారత్. పహల్గాం దాడి దరిమిలా టెర్రరిస్టులతో పాటు- వారికి అండగా ఉంటు-న్న శత్రుదేశంపై ఉరుములా విరుచుకుపడుతోంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రస్థావరాల మీద అటాక్ చేయడం, ఆ తర్వాత ప్రతిదాడులకు తెగించిన పాక్‌పై డ్రోన్లు, మిసైళ్లతో ఇండియా ఓ రేంజ్‌లో విరుచుకుపడటం ప్రపంచదేశాలు కూడా చూశాయి. తమ జోలికొస్తే తాటతీస్తామంటూ భారత్ చేసిన సింహగర్జన పాక్‌తో పాటు- ఆ దేశానికి సాయం చేస్తున్న టర్కీ, అజర్‌బైజాన్, చైనాకూ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి. యుద్ధంతోనే కాదు దౌత్యంతోనూ పాక్‌ను ఇబ్బందులపాలు చేస్తోంది ఇండియా. వాళ్ల అసలు రూపాన్ని ప్రపంచ దేశాల ముందు బయటపెట్టేందుకు సిద్ధమవుతోంది.

# భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

**• ఎట్టకేలకు అంగీకరించి పాక్ ప్రధాని**

**ఇస్లామాబాద్,మే17:** భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్ ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని



పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily




# నయనతారను ఒప్పించేశారు

**● చిరు సరసన మరోమారు ఓకే**




ఒక్కోసారి అలా అలా జరిగిపోతుంది. అయితే దేనికైనా టైమ్ రావాలి... అంతే! అగ్ర కథానాయకుడు చిరంజీవి , దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఒక కొత్త సినిమా పట్టాలెక్కిన విషయం తెలిసిందే. ఈ సినిమా కథానాయికగా నయనతార నటించనున్నారంటూ గత కొన్ని రోజుల నుంచి వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆ వార్తలను నిజం చేస్తూ.. నయనతార కథానాయికగా నటిస్తున్నారని టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఓ ఆసక్తికర వీడియోను ఈ సందర్భంగా పంచుకుంది. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తున్నారని చెప్పింది. ఒక ఆసక్తికర వీడియోను పంచుకుంది. వీడియో చివర్లో చిరంజీవి మేనరిజంలో 'హలో మాస్టారు.. కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా ' అంటూ ఆమె చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. టీమ్‌లోకి ఆమెను స్వాగతిస్తూ చిరు సైతం పోస్టు పెట్టారు. హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' తర్వాత చిరు - నయన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిది. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# చుట్టమల్లె పాటకు గుర్తింపు రాలేదు

**● కొరియో గ్రాఫర్ బోస్కో మార్టిన్ ఆవేదన**




సినిమాలో ఏదైనా పాట హిట్ అయిందంటే.. దాన్ని కంపోజ్ చేసిన మ్యూజిక్ డైరెక్టర్ కష్టం ఎంత ఉంటుందో.. ఆ పాటకి స్టెప్పులు వేయించిన కొరియోగ్రాఫర్ కష్టమూ అంతే ఉంటుంది. కానీ, కొన్నిసార్లు కొన్ని పాటలు సూపర్ హిట్ అయినా.. కొరియోగ్రాఫర్‌కి తగిన గుర్తింపు లభించదు. అలాంటి పరిస్థితే తనకు వచ్చింది అంటున్నారు బోస్కో మార్టిన్. ఎన్టిఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన 'దేవర' సినిమా ఏ రేంజ్ సక్సెస్ సాధించిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో పాటలు కూడా సూపర్ హిట్ అయ్యాయి. అందులోనూ ప్రత్యేకంగా ఎన్టిఆర్, హీరోయిన్ జాన్వీ కపూర్‌పై రూపొందించిన 'చుట్టమల్లె' సాంగ్‌కి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన వచ్చింది. చుట్టమల్లె పాటకి అనిరుధ్ స్వరాలు అందించిన విషయం తెలిసిందే. అయితే ఈ పాటను కొరియోగ్రాఫీ చేసింది బోస్కో మార్టిసే. కానీ, ప్రమోషన్స్ సమయంలో తన గురించి పెద్దగా మాట్లాడకపోవడం ఎంతో బాధ కలిగించిందని బోస్కో అన్నారు. కనీసం జాన్వీకపూర్ అయినా.. తన గురించి మాట్లాడుతుందని అనుకున్నాను కానీ, అది కూడా జరగలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే హిందీలో 'బ్యాడ్ న్యూస్' అనే చిత్రంలోని 'తౌబా తౌబా' పాటకి తానే కొరియోగ్రాఫీ చేశానని చెప్పారు. ఆ సినిమా ప్రమోషన్స్‌లో విక్కీ కౌశల్ తన గురించి గొప్పగా చెప్పారని పేర్కొన్నారు. ఏదైనా పాటలు పాపులర్ అయినప్పుడు కొరియోగ్రాఫర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కానీ పరిశ్రమలో ఇది కొరవడిందని తెలిపారు.



## రక్తం పంచుకు పుట్టిన వాళ్లే నా పతనాన్ని కోరుతున్నారు: మంచు విష్ణు

గత కొద్ది రోజులుగా మంచు ఫ్యామిలీ గొడవలపై నిత్యం ఏదో ఒక వార్త వస్తూనే ఉంది. ఆస్తి గొడవలు అని కొందరు అంటుంటే, లేదు లేదు ఇతర విషయాలలో గొడవలు అని అనేక ప్రచారాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంచు విష్ణు తాను నటించిన కన్నప్ప సినిమా ప్రమోషన్‌లో భాగంగా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని 2 వేల థియేటర్లలో విడుదల చేయనున్నారు. అయితే తాజాగా.. ఓ పాడ్ కాస్ట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ.. ముందుగా ప్రభాస్‌తో తనకి ఉన్న అనుభందాన్ని తెలియజేశారు. సినిమాలో నటించినందుకుగాను ఒక్క రూపాయి కూడా రెమ్యునరేషన్ తీసుకోలేదని తెలిపారు.ప్రభాస్ నేను చాలా క్లోజ్. అతను ఎంత పెద్ద స్టార్ అనేది అతడికి తెలియదు. అతని లోకంలో అతనిది. ఎవరి గురించి పట్టించుకోడు. షూటింగ్ కి వచ్చాడా వెళ్లిపోయాడా.. అంతే. ఆసియాలోనే బిగ్గెస్ట్ స్టార్స్ లో ఒకరిగా ఉంటూ కూడా అంత హంబుల్ గా ఉండటం అతని గొప్పతనం. 'నువ్వు ఏ రోజుకీ మారకూడదు ప్రభాస్.. నువ్వు ఇలాగే ఉండాలి' అని అంటే.. 'ఏముంది, మనం ఎప్పుడూ ఇంతే కదా' అన్నాడు. అతను ఎల్లప్పుడూ అలానే ఉంటాడు అని మంచు విష్ణు చెప్పుకొచ్చాడు. ఇక 15 ఏళ్ల క్రితం ఓసారి నేనూ ప్రభాస్ మాట్లాడుకుంటున్నప్పుడు, నువ్వు ఎందుకు ఎక్కువ కలవవు అని అడిగాడు ప్రభాస్.ఎక్కువ కలిస్తే నేను నీకు నచ్చను బ్రదర్ అని అన్నాను అని మంచు విష్ణు తెలిపాడు ..మూడు నెలలకో ఆరు నెలలకో ఒకసారి కలుసుకుంటే, మనం ఎప్పటికీ గ్రేట్ ఫ్రెండ్స్ గా ఉంటాం. ఎందుకంటే మనిద్దరం వేర్వేరు బడుల నుంచి వచ్చాం. నేను లేచే టైం.. నీ పడుకునే టైం. రెండూ డిఫరెంట్ కదా . అయినా సరే మనం ఎప్పటికీ మంచి సోదరులమే అని అతనితో చెప్పాను. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనాన్ని కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరి నా సక్సెస్ కోరుతున్నాడు. ఎన్ని జన్మలకైనా





# కన్నప్ప చరిత్ర తెలియని వారే తప్పు పడతారా ?

**● మూవీ ప్రమోషన్‌లో మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు**

నటుడు మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన 'కన్నప్ప' జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఓ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న విష్ణు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. కన్నప్ప సినిమా ఎలా ఉంటుందో తెలియకుండానే కొంతమంది ఇందులోని సన్నివేశాలను తప్పుపడుతూ సెన్సార్ బోర్డ్‌కు లెటర్లు రాశారు. అది తెలిసి వాళ్లకు మన చరిత్ర గురించి తెలియదని నవ్వుకున్నాను. శ్రీకాళహస్తి లోని అర్చకులందరికీ 'కన్నప్ప'ను చూపించాం. ఏమైనా పొరపాట్లు- ఉంటే చెప్పమని అడిగాం. ఇందులో ఒక్క ఫ్రేమ్ కూడా మార్చొద్దని వారు అన్నారు. 'భక్తి అంటే ఏంటో ఇందులో చూపించారుని ప్రశంసించారు. అదే నా బలం. ఈ చిత్రం కోసం అనుకున్న దానికంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టాను. ఎంత అనేది మాత్రం చెప్పను. ఇటీవల ఎదురైన పరిస్థితుల వల్ల నేను బాధ పడ్డాను. బాధ అనేది చిన్న పదం అవుతుంది. ప్రస్తుతం నేను దేని గురించి ఆలోచించడం లేదు. మా నాన్న సంతోషంగా ఉండాలి. ఆయన పడిన కష్టానికి నేను ఆయనకు మంచి పేరు తీసుకురాకపోయినా ఫర్వాలేదు. కానీ.. ఆయనకు చెడ్డపేరు తీసుకురాకుడదు. అదే నా తపన. నేను ఇప్పుడు పూర్తిగా శివ భక్తుడిగా మారిపోయాను. ఆయన ధ్యానం చేసుకుంటున్నా కాబట్టి పాజిటివ్‌గా ఉండగలుగుతున్నాను. నేను, ప్రభాస్ చాలా క్లోజ్. అతడు ఎంత గొప్ప నటుడో అతడికి కూడా తెలియదు. ప్రభాస్‌లా చాలా తక్కువమంది ఉంటారు. కెరీర్ ప్రారంభంలో అందరూ సింపుల్‌గానే ఉంటారు. కానీ.. ఇంతపెద్ద స్టార్‌గా ఎదిగాక కూడా అలానే ఉండడం అతని గొప్పతనం. మేము ఎప్పటికీ సోదరులమే. రక్తం పంచుకొని పుట్టినవాళ్లే ఈరోజు నా పతనం కోరుకునేటప్పుడు.. నేను, ప్రభాస్ రక్తం పంచుకొని పుట్టకపోయినా నా మంచి కోరుకుంటున్నాడు. అందుకే ఎన్ని జన్మలకైనా అతడికి రుణపడి ఉంటాను. ఈ కథ కోసం ఎంతోమంది సాయం చేశారు. విజయేంద్రప్రసాద్ సలహాలు కూడా తీసుకున్నాను. మోహన్‌లాల్ పాత్ర అందరినీ సర్‌ప్రైజ్ చేస్తుంది. 'కన్నప్ప' భారీ స్థాయిలో విడుదల కానుంది. 2000లకు పైగా థియేటర్‌లలో దీన్ని

# హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్‌తో నీహారిక

**- నమ్మలేక పోతున్నానంటూ..ఎమోషనల్**



ప్రపంచవ్యాప్తంగా యాక్షన్ ప్రియులు ఎంతగానో అభిమానించే టామ్ క్రూజ్‌ను కలవడం సంతోషంగా ఉందని నటి నీహారిక చెప్పారు. ఇది నిజమేనని నమ్మడానికి చాలా సమయం పట్టేలా ఉందని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అంతేకాకుండా.. కలలో కూడా తాను ఇలాంటిది ఊహించలేదంటూ తన ఆనందాన్ని తెలియజేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిని చూసిన సినీ ప్రముఖులు, నెటిజన్లు.. నువ్వు సూపర్ లక్కీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. హాలీవుడ్ ప్రముఖ నటుడు టామ్ క్రూజ్‌ను సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్, నటి నిహారిక కలిశారు. టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాసిబుల్: ద ఫైనల్ రెకనింగ్' సినిమా ప్రీమియర్ యూకేలో జరిగింది. తమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా వివిధ దేశాలకు చెందిన సోషల్‌మీడియా తారలను ఈ ప్రీమియర్ షోకు టీ-మ్ ఆహ్వానించింది. ఇందులో పాల్గొన్న నిహారిక.. టామ్ క్రూజ్‌తో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఒక ప్రత్యేక వీడియోను ఆమె ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకున్న 'మిషన్ ఇంపాసిబుల్' ఫ్రాంఛైజీల్లో భాగంగా రూపొందిన ఎనిమిదో చిత్రమిది. స్పై యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో క్రిస్టోఫర్ మేక్‌క్వారీ దీనిని రూపొందించారు. శనివారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా టామ్ క్రూజ్ కేన్స్ వేడుకల్లోనూ పాల్గొన్నారు. 'మిషన్ ఇంపాసిబుల్: ది ఫైనల్ రెకనింగ్' ను కేన్స్‌లో ప్రదర్శించారు. ఈ ప్రీమియర్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు ఐదు నిమిషాల పాటు- నిలబడి చప్పట్లు- కొట్టడం విశేషం. దీంతో ఆయన భావోద్వేగానికి గురయ్యారు. తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫ్రాంఛైజీలో నన్ను భాగం చేసినందుకు దర్శకుడికి కృతజ్ఞతలు. నా దశాబ్దాల ప్రయాణంలో నేను

# తుడురుమ్‌లో అద్భుత నటన

**● టాలెట్ ప్రూవ్ చేసుకున్న శోభన**

ఇప్పటి జనరేషన్ కు అంతగా తెలియని ఓ అద్భుతమైన నటి శోభన. పేరుకు మలయాళమ్మాయి అయినప్పటికీ తెలుగులో ఆమెకు కల్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. 80-90స్‌లో వెండి తెరను ఓ ఊపు ఊపేసిందీ ఈ భామ. క్లాసికల్ డ్యాన్సరైన శోభన కళ్లతోనే హావా భావాలు పలికించగలదు. 40 ప్లస్, 50 ప్లస్‌లో హీరోయిన్లుగా రాణించాలంటే మాటలు కాదు. శోభన మరోసారి సిల్వర్ స్క్రీన్ పై మెరుపులు మెరిపించడమే కాదు ఆమె నటిస్తే రికార్డులు క్రియేట్ అయ్యేలా ఇంపాక్ట్ క్రియేట్ చేస్తోంది. అప్పుడెప్పుడో 18 ఏళ్ల క్రితం తెలుగు తెరకు దూరమైన శోభన కల్కి 2898ఏడీ మరియంగా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి పవర్ ఫుల్ ఫెర్మామెన్స్ చూపించింది. 2024లో వచ్చిన కల్కి ఆ ఏడాది హయ్యెస్ట్ సెకండ్ గ్రాసర్ చిత్రంగా నిలిచింది. తెలుగులోనే కాదు మలయాళంలో కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోన్న తుడరుమ్‌లో కూడా వన్ ఆఫ్ ది పార్ట్ అయ్యింది శోభన. సుమారు 15 ఏళ్ల తర్వాత మోహన్ లాల్‌తో జోడీ కట్టింది. ఏప్రిల్ 25న రిలీజైన ఈ సినిమా 20 రోజుల్లోనే రూ. 200 కోట్లను కొల్లగొట్టి మలయాళంలో అతిపెద్ద బ్లాక్ బస్టర్ చిత్రంగా నిలిచింది.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861